https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 204 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15

ఆంధ్రప్రదేశ్ Published from Andhra Pradesh & Telangana బుధవారం, ఏప్రిల్ 01, 2026

### కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా
# తయారయ్యారు



**ప్రధాని మోదీ ఫైర్**

**గుజరాత్, మార్చి31 (ప్రజా ప్రతిభ):** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళ వారం మిగతా 2లో..

### బెంగాలీలను బీజేపీ
# అవమానం చేస్తోంది

**నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి**

**సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం**



**కోల్‌కతా, మార్చి31 (ప్రజా ప్రతిభ):** భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మిగతా 2లో..

# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

**ఎల్‌డీఎఫ్‌తో బీజేపీ కుమ్మక్కు**

**అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు**

**మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత**



**తిరువనంతపురం, మార్చి31 (ప్రజా ప్రతిభ):** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండో రోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని మిగతా 2లో..

# నలంద ఆలయం వద్ద తొక్కిసలాట

**8మంది మహిళా భక్తులు మృత్యువాత**


**పాట్నా, మార్చి31 (ప్రజా ప్రతిభ):** బీహార్‌లోని నలందలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నలందలో ఒక ఆలయం వద్ద తొక్కిసలాట జరిగింది. నలంద జిల్లాలోని శీతలా మాత ఆలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది మృతి చెందారు. అందరూ మహిళలే కావడం గమనార్హం.ఈ ఘటనలో మరో 12 మందికి పైగా గాయపడ్డారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఈ తొక్కిసలాట చోటు చేసుకుంది. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని మిగతా 2లో..





### క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్‌కే
# తొలి ప్రయోజనాలు

**సీఎం చంద్రబాబు**



**అమరావతి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్ల ద్వారా లభించే ప్రయోజనాలను దేశంలోనే తొలిగా అందుకునేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తు సాంకేతికత అయిన క్వాంటం కంప్యూటింగ్‌లో 'ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్'ను అందిపుచ్చుకోవడం ద్వారా రాష్ట్రానికి అపార అవకాశాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో 'అమరావతి క్వాంటం వ్యాలీ – క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్' అనే అంశంపై జరిగిన ఉన్నత స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్న అమరావతి క్వాంటం వ్యాలీ (ఏక్యూవీ), దేశానికే ప్రగతి ప్రేరకంగా నిలుస్తుందని అన్నారు.

ఈ కీలక సమావేశానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీతో పాటు సీడాక్, సీడాట్, డీఆర్‌డీవో, బార్క్ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. మూడు దశాబ్దాల క్రితం ఐటీని అందిపుచ్చుకుని హైదరాబాద్‌ను నాలెడ్జ్ ఎకానమీగా మార్చిన స్ఫూర్తితో, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని ఏపీ అభివృద్ధికి చోదకశక్తిగా మలుస్తామని చంద్రబాబు వివరించారు. గతంలో ఐటీ నిపుణుల కోసం ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసినట్లే, ఇప్పుడు క్వాంటం నిపుణులను తీర్చిదిద్దేందుకు వైసర్, ఐబీఎం వంటి సంస్థల భాగస్వామ్యంతో యువతకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

**'మేడ్ ఇన్ అమరావతి' క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం**

రాబోయే రెండేళ్లలో 'మేడ్ ఇన్ అమరావతి' బ్రాండ్‌తో క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్వాంటం హార్డ్ వేర్, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ వంటివాటిని దిగుమతి చేసుకోకుండా, అమరావతి క్వాంటం వ్యాలీలోనే దేశీయంగా ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. 2030 నాటికి ప్రపంచంలోని 5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దాలని, ఇందుకు అవసరమైన మిగతా 2లో..

### నేడు పార్లమెంట్ ముందుకు
# అమరావతి బిల్లు

**ఇక శాశ్వత రాజధానిగా అమరావతి**

**ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం**

**టీడీపీ ఎంపీలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి**



**న్యూఢిల్లీ, మార్చి31 (ప్రజా ప్రతిభ):** రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం మిగతా 2లో..

### చంద్రబాబు పట్టుదలతోనే
# తుంగభద్ర గేట్ల అమరిక

**తుప్పపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు**

**కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి**

02





### జాతీయస్థాయిలో పంచాయితీలకు
# పురస్కారాలు

**అభినందనలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా మిగతా 2లో..

### బందరులో ఒక
# బఫూన్ ఉన్నాడు



**మంత్రి కొల్లు రవీంద్ర**

**మంగళగిరి టీడీపీ ఆఫీసులో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం**

**వైసీపీ నేత పేర్ని నానిపై తీవ్ర విమర్శలు**

**మడ అడవులు ఆక్రమించి పేర్ని నాని అక్రమంగా చెరువులు తవ్వారన్న ఆరోపణ**

**తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడి**

02

# ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు

**ప్రకాశం జిల్లాలో ఘరానా దొంగ అరెస్ట్**

**27 బైకులు చోరీ చేసిన వైనం**

**చెడు వ్యసనాల కోసమే దొంగతనాలు చేస్తున్నట్లు వెల్లడి**

**నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువైన బైకులు స్వాధీనం**

**అరెస్ట్ సమయంలో కిలోకు పైగా గంజాయి కూడా పట్టివేత**

**ప్రకాశం జిల్లా ప్రతినిధి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** ఒకటి కాదు రెండు కాదు... ఏకంగా 27 బైకులను ఒక్కడే చోరీ చేశాడు. చెడు వ్యసనాలకు బానిసై, సులభంగా డబ్బు సంపాదించేందుకు మిగతా 2లో..



# ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు



**గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారాలు**

**డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష**

**సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దని సూచన**

**విజయవాడ, మార్చి31 (ప్రజా ప్రతిభ):** వదంతుల కారణంగా ఒకే సారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు కావడంతో ఇబ్బందులు తలెత్తాయని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో అనేక వదంతుల కారణంగా ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అటువంటి వాటిని నమ్మవద్దని ప్రజలకు మిగతా 2లో..

### చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో
# భారీ పేలుడు

**ఎస్సై సహా నలుగురికి గాయాలు**

**కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు**

**స్వాధీనం చేసుకున్న మందుగుండు సామాగ్రిని పరీక్షిస్తుండగా ఘటన**

**పేలుడు ధాటికి ధ్వంసమైన పోలీస్ స్టేషన్ భవనం, వాహనాలు**




**కృష్ణా జిల్లా ప్రతినిధి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** ఏపీలోని కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ మంగళవారం ఉదయం భారీ పేలుడుతో దద్దరిల్లింది. ఈ దుర్ఘటనలో ఓ మిగతా 2లో..

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ



పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

## చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో భారీ పేలుడు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సైతో పాటు మరో ముగ్గురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బయట నుంచి స్వాధీనం చేసుకున్న కొంత మందుగుండు సామాగ్రిని స్టేషన్‌కు తీసుకొచ్చి పరిశీలిస్తున్న సమయంలో అది అకస్మాత్తుగా పేలింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఎస్సై, పోలీస్ వాహన డ్రైవర్ దుర్గాంజనేయులు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు.

పేలుడు తీవ్రతకు స్టేషన్ భవనం పాక్షికంగా దెబ్బతింది. లోపల ఉన్న ఫర్నిచర్ చెల్లాచెదురుగా పడిపోగా, కిటికీ అద్దాలు పగిలిపోయాయి. స్టేషన్ ఆవరణలో నిలిపి ఉంచిన కొన్ని వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పేలుడు శబ్దం విని చుట్టుపక్కల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

సమాచారం అందుకున్న వెంటనే చల్లపల్లి సీఐ కేఎస్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై ఆరా తీస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తుకు ఆదేశించారు.

## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

**అమరావతి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్‌తో పాటు పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "బందరులో ఒక బఫూన్ ఉన్నాడు. షాడోలను అడ్డుపెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడు. మడ అడవులను సైతం ఆక్రమించి చెరువులుగా మార్చేశాడు" అని పేర్ని నానిని ఉద్దేశించి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచుకోవడానికి నాని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.

## ఒకేసారి ఐదు లక్షల గ్యాస్ బుకింగ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటూ ఆదేశాలు ఇస్తున్నారని గుర్తు చేశారు. ఎల్.పి.జి వినియోగదారులను పి.ఎన్.జి వైపు మళ్లించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాపై అనేక అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మంగళవారం గ్యాస్, ఆయిల్ డీలర్లు, ఉన్నతాధికారులతో మంత్రి నాదెండ్ల మనోహన్ సమావేశమయ్యారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. డొమెస్టిక్ గ్యాస్‌కు సంబంధించి 16 ఏజెన్సీల నుంచి డెలివరీ విషయంలో జాప్యం జరుగుతుందని వివరించారు. ఈ సమస్యలను వెంటనే నివారించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. బ్లాక్ మార్కెటింగ్ చేసే 146 గ్యాస్ ఏజెన్సీలపై సెక్షన్ 6 ఏ కింద కేసులు నమోదు చేశామని చెప్పారు. అందుకు సంబంధించి 4 వేలకుపైగా గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి కమర్షియల్ గ్యాస్ వినియోగానికి 70 శాతం వరకు సరఫరా చేసేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. గృహ వినియోగానికి నగరాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల తర్వాత గ్యాస్ బుక్ చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ఇప్పటికే సమీక్షించామన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే.. మన రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ పుష్కలంగా ఉందని తెలిపారు. 7,900 లీటర్ల పెట్రోల్, 20 వేల లీటర్ల డీజిల్ మనకు రోజు వారీ అవసరంగా ఉందని చెప్పారు. ఈ సమస్య వచ్చిన తర్వాత డీజిల్ 8 శాతం, పెట్రోల్ 2.5 శాతం వినియోగం పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ఆన్ లైన్‌లో బుక్ చేసుకున్న అనంతరం వన్ టైమ్ పాస్వర్డ్ ద్వారానే గ్యాస్ డెలివరీ జరుగుతుందని స్పష్టం చేశారు.

## క్వాంటం అప్లికేషన్లతో ఆంధ్రప్రదేశ్‌కే తొలి ప్రయోజనాలు

(మొదటిపేజీ తరువాయి)

మౌలిక సదుపాయాలు, హార్డ్ వేర్ ఎకోసిస్టంను ఏక్యూవీలో ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. రాజధాని అమరావతిలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు స్టార్టప్‌లు, పరిశోధనలకు అవకాశం కల్పిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

ఈ ప్రణాళికలో భాగంగా, దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్‌ను



ఏప్రిల్ 14వ తేదీన అమరావతిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్ కుమార్ ఈ సమావేశంలో ముఖ్యమంత్రికి తెలిపారు. విద్యార్థులు, పరిశోధకులు టెస్టింగ్ కోసం ఈ కంప్యూటర్ అందుబాటులో ఉంటుందని వారు వివరించారు. క్వాంటం టెక్నాలజీతో అమరావతి భవిష్యత్ నగరంగా, అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా మారుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర లక్ష్య సాధనకు అవసరమైన సాంకేతికత, భాగస్వామ్యం అందించాలని జాతీయ క్వాంటం మిషన్‌ను ఆయన కోరారు.

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

(మొదటిపేజీ తరువాయి)

రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప



జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

**తుప్పపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు**

**కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి**

**అమరావతి, మార్చి31 (ప్రజా ప్రతిభ):** తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ



ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి

వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా తుంగభద్ర గేట్ల బిగింపునకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించినందుకు సీఎంకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు

(మొదటిపేజీ తరువాయి)

గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నారు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ ఆలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు.

ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

## నలంద ఆలయంలో వద్ద తొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది. చైత్ర మాసంలోని చివరి మంగళవారం కావడంతో, ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అధిక సంఖ్యలో మహిళలు మంగళవారం నాడు ఈ గుడికి వస్తుంటారు. నిర్వహణ లోపం కారణంగానే ఈ తొక్కిసలాట జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పదుల సంఖ్యలో మహిళలు స్పృహ తప్పిపోడిపోయిన దృశ్యాలు కలవరపెడుతున్నాయి. బాగా రద్దీగా ఉండడంతో అంబులెన్స్‌లు కూడా అక్కడకు చేరుకోవడం ఇబ్బందిగా మారింది. గాయపడిన వారికి స్థానికులు సపర్యలు చేస్తున్నారు. చేతులతో ఎత్తుకుని అంబులెన్స్‌ల వద్దకు తీసుకెళ్తున్నారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని,

అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

## బెంగాలీలను బీజేపీ అవమానం చేస్తోంది



(మొదటిపేజీ తరువాయి)

మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటా యని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోదని అన్నారు.

## ఒక్కడు... 27 బైకులు చోరీ చేశాడు

(మొదటిపేజీ తరువాయి)

దొంగగా మారిన ఓ వ్యక్తిని ప్రకాశం జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన 27 మోటార్‌సైకిళ్లను, కిలోకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, సోమవారం మధ్యాహ్నం ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు తన సిబ్బందితో కలిసి మామిడిపాలెం సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, కొత్తపట్నం మండలం పాదర్తి గ్రామానికి చెందిన అద్దేటి ఏడుకొండలు (35) అనే వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని ఆపి తనిఖీ చేయగా, దొంగిలించిన బైక్‌తో పాటు 1.175 కిలోల గంజాయి లభించింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజాలు బయటపడ్డాయి.

చెడు వ్యసనాలకు డబ్బు అవసరం కావడంతో బైక్ దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నట్లు ఏడుకొండలు అంగీకరించాడు. ఒంగోలు, మద్దిపాడు, అద్దంకి, వినుకొండ, గుంటూరు, నరసరావుపేట, జి.కొండూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 27 బైకులు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. అతని సమాచారం మేరకు పోలీసులు ఆయా బైకులను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.12 వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిపై గతంలోనూ ఒంగోలు, గుంటూరులో పలు దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఒంగోలు డీఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, సీఐ నాగరాజుతో పాటు ప్రత్యేక బృందంలోని సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, పక్కా ప్రణాళికతో నిందితుడిని పట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
బుధవారం
1 ఏప్రిల్ 2026

# 'శిల్పా' భరోసా

## - 217 మంది మహిళలకు 35 లక్షల
## 51 వేల రూపాయల రుణాల పంపిణీ
## - మహిళా సాధికారాతకు శిల్పా నాగిని రవిసింగారెడ్డి భరోసా







మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బ్యాంక్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

**నంద్యాల, మార్చి 31,(ప్రజా ప్రతిభ )**

నంద్యాలలో మహిళా శక్తికి ఆర్థిక చేయూతనిస్తోంది శిల్పా మహిళా సహకార్ బ్యాంక్. పేదింటి మహిళలు స్వయం ఉపాధిలో రాణించి, ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే లక్ష్యంతో ఈ బ్యాంక్ అడుగులు వేస్తోంది. తాజాగా ఆర్థిక సంవత్సర ముగింపు సందర్భంగా 217 మంది మహిళలకు 35 లక్షల 51 వేల రూపాయల రుణాలను బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి పంపిణీ చేశారు. మహిళా స్వయం శక్తికి నంద్యాల శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ చిరునామాగా మారుతోంది. పేద మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈ బ్యాంక్ గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఆర్థిక సంవత్సర ముగింపు వేళ, బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి చేతుల మీదుగా భారీగా రుణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ కేవలం మహిళల కోసమే ఈ బ్యాంక్ నడుస్తోందని తెలిపారు. వేలాది మంది మహిళలు ఈ రుణాలతో స్వయం ఉపాధి పొంది, తమ కుటుంబాలకు అండగా నిలవడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. ఏప్రిల్ నెల నుండి 5 వేల నుండి 25 వేల వరకు రుణ పరిమితిని పెంచినట్లు ప్రకటించారు, అలాగే భవిష్యత్తులో లక్ష రూపాయల వరకు పెంచేందుకు కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు."మహిళలు ఒక ప్రణాళికాబద్ధంగా పొదుపు చేసుకోవాలని, ఉన్న వనరులతోనే ప్రగతి సాధించాలన్నారు. పేదింటి మహిళలు తమ కాళ్ల మీద తాము నిలబడాలనేదే మా ఆశయం అని అందుకే అతి తక్కువ వడ్డీకే ఈ రుణాలను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, లక్ష్మీనారాయణతో పాటు పెద్ద సంఖ్యలో మహిళా ఖాతాదారులు పాల్గొన్నారు. రుణాల అందుకున్న

## సమాజంలో న్యాయం, పర్యావరణ పరిరక్షణ, న్యాయ సహాయం కోసం షీల్డ్ సొసైటీ ప్రారంభం



**విశాఖ బ్యూరో సత్య, మార్చి 31 ,( ప్రజా ప్రతిభ):**

సామాజిక మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, న్యాయ సహాయం మరియు సమాజ అభివృద్ధి లక్ష్యాలతో "షీల్డ్ సొసైటీ" అనే సేవా సంస్థను ఆరిలోవ కాలనీలో ఘనంగా ప్రారంభించారు.షీల్డ్ –సామాజిక మానవ హక్కులు, సమగ్రత, పర్యావరణం, న్యాయ సహాయం, అభివృద్ధి అనే భావనతో ఏర్పాటైన ఈ సేవా సంస్థ సమాజంలో బలహీన వర్గాలకు న్యాయం అందించడం, ప్రజల్లో హక్కులపై అవగాహన కల్పించడం, పర్యావరణ పరిరక్షణపై చర్యలు చేపట్టడం ప్రధాన లక్ష్యంగా కలిగి ఉందని స్థాపకులు తెలిపారు.ఈ సందర్భంగా స్థాపకులు జెర్రిపోతుల అప్పారావు, చిన్నమ్మలు మరియు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి పిల్లా సత్యస్వాతి, భారతీయ జనతా పార్టీ నాయకులు, పిడుగురాళ్ళు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆత్మకూరి కాశీ విశ్వనాథం, ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆదిత్య రంగనాథ్ వెంపల తదితరులు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, న్యాయం, బాధ్యతాయుత జీవన విధానం ఏర్పడేందుకు షీల్డ్ సొసైటీ కృషి చేస్తుందని తెలిపారు.అదనంగా, భవిష్యత్తులో న్యాయ అవగాహన శిబిరాలు, పర్యావరణ కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి స్థానిక ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ప్రజలు హాజరై సంస్థకు తమ మద్దతు తెలిపారు.సమాజ సేవలో ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సంస్థలో భాగస్వాములు కావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.
"న్యాయం – పర్యావరణం – సమాజ అభివృద్ధి కోసం మా సేవలు

## కొత్తవలస జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌ను కలిసిన నూతన కొత్తవలస కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యవర్గం



**శృంగవరపుకోట, మార్చి 31.(ప్రజా ప్రతిభ- ఎం.రమణ)**

కొత్తవలస జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ డాక్టర్ సముద్రాల విజయ చందర్ ను మర్యాద పూర్వకం గా కలిసిన కొత్తవలస కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యవర్గం. నూతన అధ్యక్షులు ఓ. వి. మురళి కృష్ణ, కార్య దర్శి గవర కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ డి. శ్రీనివాస్ ముందుగా పుష్ప గుచ్చం అందించారు. అనంతరం న్యాయ వాదులు సమస్యలు, నూతన భవనం గురుంచి చరించారు. కార్యక్రమం లో కార్యవర్గ సభ్యులు ఎన్.వి.సత్యనారాయణ, జి. పి. లత చంద్రిక, సీనియర్ న్యాయవాది గొడుగులు మహేంద్ర, ఏజీప్ గిరిబాబు, ఏప్.రవి పాలొగొన్నారు.

## నందీశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



**శృంగవరపుకోట, మార్చి 31.(ప్రజాప్రతిభ -ఎం.రమణ)**

ఎస్.కోట నియోజకవర్గం జమ్మాదేవిపేట గ్రామం నందికలాల వద్ద వెలసిన శ్రీ శ్రీ శ్రీ నందీశ్వరస్వామి వారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆ నందీశ్వరస్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండి, అందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కొట్యడ ఈశ్వరరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 35సంవత్సరాలుగా తీరని త్రాగునీటి కష్టాల గిరిజన గ్రామం

### - సొంత ఖర్చులతో గిరిజనులకు నిరంతరం త్రాగునీటి సదుపాయం కల్పించిన ఎమ్మెల్యే శిరీష





**రంపచోడవరం డివిజన్ ప్రజా ప్రతిభ మార్చి 31**

పోలవరం జిల్లాగుర్తేడు మండలం పాతకోట గ్రామపంచాయతీ తుమ్మిసేలు గ్రామంలో ఎత్తయిన చెవిటికొండ వద్ద గల1900 మీటర్లు ఎత్తయిన ప్రాంతం నుండి గ్రావిటీ పైప్ లైన్ ద్వారా నిరంతరం తాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తుల కోరిక మేరకు గిరిజనుల కష్టమే నా కష్టముగా భావించిన ఎమ్మెల్యే తక్షణమే వీరి సమస్య స్పందించి తన సొంత ఖర్చులతో గిరిజనుల కొరకు సుమారు లక్ష రూపాయలతో గ్రావిటీ పైప్ లైన్ ద్వారా తాగునీటి సదుపాయం కల్పించారు .గిరిజనులమయిన మేము ఎన్నోసార్లు ఐ టి డి ఏ ఉన్నత అధికారుల వద్ద విన్నవించుకున్న తాగునీటి కష్టాలు తీరక ఎమ్మెల్యే గారి వద్ద విన్నవించగా తన సొంత ఖర్చులతో ఈ పరిష్కారం చూపించారు తుమ్మిసేలు గ్రామ గిరిజనులమైన మేము ఎమ్మెల్యే గారు మా నీటి కష్టాలు తీర్చినందుకు మేము హర్షం వ్యక్తం చేస్తున్నాము.

## తపాలా ఉద్యోగుల సంఘం నూతన శాఖ ప్రారంభం



**ఎటపాక మార్చి 31 ప్రజా ప్రతిభ**

తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని బలవంతపు టార్గెట్స్ రద్దు చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులకు వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని రాష్ట్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి వై మర్రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లిపాకలో ఏర్పాటైన చింతూరు సబ్ డివిజనల్ తపాలా ఉద్యోగుల బ్రాంచ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. సభకు సీనియర్ నాయకులు సిహెచ్ రామ్మోహన్రావు అధ్యక్షత వహించారు.ఇప్పటివరకు రాజమండ్రి డివిజన్లో అంతర్భాగంగా ఉన్న చింతూరు సబ్ డివిజనల్ ఉద్యోగుల కోసం ప్రత్యేక బ్రాంచిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రేడు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్తంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అతిథిగా విచ్చేసిన రాజమండ్రి డివిజనల్ కార్యదర్శి పి భూలోకం మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులను సివిల్ సర్వెంట్స్ గా గుర్తించాలని కోరారు.ఈ సభలో పెన్షనర్ల సంఘం నాయకులు టీపుల్లేశ్వరరావు, బి రామ గంగాధరం, బివివి రమణ, పోస్ట్మాన్ ఎంటిఎస్ ఉద్యోగుల సంఘం నాయకుడు శ్రీ హరినాథ్, తదితరులు ప్రసంగించారు. అనంతరం జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా: ఎం వీరబాబు కార్యదర్శిగా: సిహెచ్ రామ్మోహన్రావు , కోశాధికారిగా: షేక్ షబీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## భారతీయ జనతా పార్టీ మన ఊరు -మన జెండా

**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మార్చి 31 ప్రజా ప్రతిభ**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం. లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ . జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి. ఆదేశాల మేరకు ఏప్రిల్ ఆరవ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి బిజెపి కార్యకర్త ఇంటిపైన లేదా పంచాయతీ పరిధిలో. మరియు మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాడు భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని బిజెపి మండల అధ్యక్షుడు కాకురు శేఖర్ ఎం రామ్ కిరణ్ కుమార్.పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు ఎంతోమంది కార్యకర్తల నాయకుల కృషి వల్లనే ప్రతి పట్టణంలో పల్లెల్లో. దేశ ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పథకాలన్నీ అందుతున్నాయని తెలియజేశారు. మన ఊరు మన జెండా. ఈ యొక్క కార్యక్రమాన్ని అందరూ భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు.

# ప్రస్తుత పరిస్థితులపై ఆమ్ ఆద్మీ ఆందోళన

## - యువతకు రానున్న ఎన్నికల్లో అవకాశాలు





**రాజమహేంద్రవరం, మార్చి 31 (ప్రజా ప్రతిభ) :**

నిజాయితీ గల రాజకీయ పార్టీ గా రానున్న మునిసిపల్, పంచాయతీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (అప్) సత్తా చాటుతాం అంటూ రాజమండ్రి స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు శీర రమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకై జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో అప్ ముందుకు వెళుతుందని కార్మిక, కర్షక, విద్యార్థి యువజన మరియు మహిళ విభాగాలలో రానున్న ఎన్నికలలో పోటీ చేయించాలని, ఆమ్ ఆద్మీ పార్టీలో చేరేందుకు యువతకు ప్రోత్సాహంగా ఆహ్వానం పలుకుతున్నామని తెలియజేశారు.జిల్లాలో ప్రతి ఇంటికి ఢిల్లీ, పంజాబ్ తరహాలో జరిగిన అభివృద్ధి ఆంధ్రాలో కూడా తీసుకురావాలని ఉద్దేశంతో ఏపీ లో పార్టీని మరింత బలంగా ప్రజల చెంతకు తీసుకు వెళుతున్నామన్నారు. ప్రైవేటు విద్యా విధానాన్ని క్రమ క్రమంగా రూపుమాపి అందరికీ ఉన్నతమైన, నాణ్యమైన ప్రభుత్వ ఉచిత విద్యను అందించే లక్ష్యంగా మా పార్టీ పనిచేస్తుందని ఆయన తెలిపారు. పార్టీలో చేరేందుకు యువత భవిత ముందుకు రావాలని నిజాయితీ గల వారికి ప్రాధాన్యత ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.పుష్కరాలకు జరగబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డ్ నుండి ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున యువతకు ప్రాధాన్యత ఇస్తామని, ముఖ్యంగా పార్టీలో జాయిన్ అవ్వాలనే వారు స్థానిక నాయకులను సంప్రదించాలని కోరారు.రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి నానాటికి మరి దుర్భంగా మారుతుందని, అరకొర వసతులతో ఇప్పటి కూటమి ప్రభుత్వం నడిపిస్తోందని ప్రజల్లో ప్రభుత్వం తీరుపై వ్యతిరేకత మొదలైందని శీర రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేసే విధానాలు, రైతులకు పంటకు గిట్టుబాటు ధరలు కల్పించే చర్యలు, ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు.యుద్ధం కారణంగా దేశంలో నిత్యావసర సరుకులు ధరలు పెరిగాయని డీజిల్, పెట్రోల్, వంట సరుకులు, గ్యాస్ కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఆప్ రాష్ట్ర కమిటీ వేసిన పోస్టర్ ను జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు డి సుమలత, జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు సంతోష్ జిల్లా యువజన అధ్యక్షులు మారిశెట్టి ప్రవీణ్ విద్యాసాగర్ లు ఆవిష్కరించారు.కరపత్రాల ద్వారా ప్రజల్లో మార్పు తెచ్చేందుకు, రాజకీయం పట్ల ప్రజల్లో అవగాహన పెరిగే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. 2029 ఎన్నికలలో అన్ని నియోజకవర్గాల్లో ఆమ్ ఆద్మీ తమ సత్తా చాటుకుంటుందని అంతేకాకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళలకు ఎక్కువ శాతం ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలు ఆమ్ ఆద్మీ తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో మూడవ రాజకీయ పార్టీగా నిలవనుంది అని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఎన్నికలు నెగ్గాక కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను మరిచిందని గుర్తు చేశారు. బకాయి పడిన ఆరోగ్య శ్రీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని చేయకపోతే రానున్న రోజుల్లో ప్రజల జీవితాలకు వారి భవిష్యత్తుకు చాలా నష్టం కలుగుతుందని, ప్రాణహాని ఎక్కువ కాబోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అప్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు శీర రమేష్ కుమార్, జిల్లా కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు సుమలత, యువజన విభాగ అధ్యక్షులు మారిశెట్టి ప్రవీణ్, స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మంగరౌతు వారి కుటుంబంలో విషాదం

## - రోడ్డు ప్రమాదానికి గురైన

## మంగరౌతు రామకృష్ణ చికిత్స పొందుతూ మృతి





**గోకవరం మార్చి 31 (ప్రజా ప్రతిభ న్యూస్)**

నాలుగు రోజుల క్రితం గోకవరం లోని జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి రాజమండ్రిలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందాడు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం గ్రామానికి చెందిన గోకవరం గ్రామం మురళి నగర్ నివాసేన మంగరౌతు వెంకట రమణ గోకవరంలోని శాఖ కార్యాలయం ఎదురుగా తన స్కూటీపై వస్తుండగా ఎదురుగా వస్తున్న ఒక లారీ అద్దానికి ఢీకొని వెనుక చక్రంలో పడడంతో తీవ్ర గాయాలు పాలయ్యాడు స్థానికులు హుటాహుటిన రాజమండ్రిలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు చికిత్స పొందుతూ మూడు రోజులు మృత్యువుతో పోరాడి సోమవారం రాత్రి మరణించినారు, పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి దర్యాప్తు చేపడుతున్నారు. ఇదిలా ఉండగా మంచి స్వభావం కలిగిన మంగరౌతు వెంకటరమణ మృతి పట్ల గోకవరం గ్రామంలో విషాదం అలముకున్నాయి.

# క్షేత్ర స్థాయి పరిశీలనతోనే రెవెన్యూ సమస్యలకు స్థిర పరిష్కారం

## -పెండింగ్ అర్జీలపై సమగ్ర సమీక్ష

## - నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి

## - కలెక్టర్ కీర్తి చేకూరి




**రాజమహేంద్రవరం, మార్చి 31 (ప్రజా ప్రతిభ) :**

రీ సర్వే, రెవెన్యూ సమస్యల పరిష్కార విధానంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి, వాటిపై హేతుబద్ధమైన ఉత్తర్వులు జారీ చేయబడుతున్నాయా లేదా అన్న అంశాన్ని ఖచ్చితంగా ధృవీకరించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. మంగళవారం అమరావతి నుండి సిసిఎల్ఏ కమిషనర్ జి. జయలక్ష్మి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్ నుండి కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, డిఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవోలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 22ఎ, రీ సర్వే, పి పి బి పంపిణీ, మ్యూటేషన్స్, జీరో ఖాతాలు, రెవెన్యూ క్లినిక్, పి జి ఆర్ ఎస్ కుల సంబంధిత సుమో మోటో, పాత పత్రాల స్కానింగ్ తదితర అంశాలపై పెండింగ్ అర్జీల స్థితిని కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ లు సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారుల పనితీరును విశ్లేషిస్తూ, రెవెన్యూ డివిజనల్ అధికారులు వారానికి కనీసం రెండు నుండి మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సూచించారు. గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న రీ సర్వే మరియు అనుబంధ రికార్డులను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి నిజ నిర్ధారణ చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శన లు కేవలం మొక్కుబడి తనిఖీలకు పరిమితం కాకుండా, ఫలితాలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సిసిఎల్ఏ కమిషనర్ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అధికారుల పనితీరును సమగ్రంగా విశ్లేషించడం జరుగుతుందని తెలిపారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులను గుర్తించి, వారికి చార్జ్ మెమోలు జారీ చేయాలని ఆర్డీవోలుకు బాధ్యత అప్పగించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయి తనిఖీలు ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా కూడా నిర్వహించవచ్చని కలెక్టర్ తెలిపారు. మంగళవారం, గురువారం, శనివారం క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.పట్టాదారు పాస్ పుస్తకాల జారీ, రీ సర్వే ప్రక్రియలో ఆధార్ అప్‌డేషన్, మొబైల్ నెంబర్ నమోదు, ఈ–కేవైసీ వంటి అంశాలను కూడా పూర్తి చేయాలని కలెక్టర్ కీర్తి స్పష్టం చేశారు. పనుల పరిమాణం (క్వాంటిటీ) కంటే పనుల నాణ్యత ( క్వాలిటీ) ముఖ్యమని, ప్రజల సంతృప్తిని పెంచే విధంగా "పబ్లిక్ పర్సెప్షన్" లక్ష్యంగా తీసుకొని పనిచేయాలని ఆమె సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ ఫైల్స్ సంబంధించిన మండల అధికారులనీ సిబ్బంది నీ పూర్తి రికార్డులతో జిల్లా కేంద్రానికి పిలిపించి, జాయింట్ కలెక్టర్ సమక్షంలో సమస్యలకు పరిష్కారం చూపించాలని పేర్కొన్నారు.

# గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ



**గోకవరం మార్చి 31 (ప్రజా ప్రతిభ న్యూస్)**

విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలోసుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ప్రతి మంగళవారం పాలు పండ్లు రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారుఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సభ్యులు పెద్దాడ వెంకన్న దొర కరిబండి వెంకటేశ్వరరావు నెల్లి శ్రీను మండే గౌతమ్ బాత్ ఆనంద్ నందూరి దుర్గారావు,సిబ్బంది ఉరుము సూర్యప్రకాష్ నిడదవోలు వీరబాబు వైద్య సిబ్బంది రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు

# యర్రవరం పాఠశాలలో స్టెమ్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**ప్రత్తిపాడు/తుని,మార్చి31(ప్రజా ప్రతిభ) :**

మండలంలోని యర్రవరం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలతో నిర్మించబడిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు గణిత శాస్త్ర ప్రయోగశాలను మంగళవారం ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యాప్రభ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపడుతూ, అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా కృషితో విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రజాప్రతినిధులుగా విలువైన సేవలు అందిస్తున్న ప్రజా ప్రతినిధులకు సన్మాన సత్కార్యములునిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి, సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు,కూటమి శ్రేణులు మేడిశెట్టి బాబీ,బస ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,సూరిబాబు,తోట వెంకటేశ్వరరావు,ప్రధానోపాధ్యాయుడు ఎన్.కన్నబాబు,కమిటీ చైర్మన్ పంపిన వీర వెంకట సత్యనారాయణ ప్రసాద్,ఉపాధ్యాయులు గుమ్మడి నాగరాజు,గరికి వీర వెంకట సత్యనారాయణ,శామ్యూల్ సన్,కోట వీర వెంకటేశ్వర్,కే.రమణ, దట్టెంజ్యోతి,జి.స్వరూపారాణి,గుమ్మడి సత్యవేణి,కుంజం శైలజ,తదితరులు పాల్గొన్నారు.

# రంప ఎర్రంపాలెంలో అగ్ని ప్రమాదం

## - రెండు తాటాకుళ్లు దగ్ధం

## - బాధితులకు 4 బియ్యం బస్తాలు నిత్యవసర వస్తువులు అందచేసిన తుమ్మలపల్లి రమేష్



**గోకవరం మార్చి 31 (ప్రజా ప్రతిభ న్యూస్)**

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలోని గంగాభవాని నగర్‌లో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు తాటాకుళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన కుంజ శ్రీను, కుంజా సత్యవతి, టేటి సింహాద్రిలకు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలకు ఆహుతైనట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో సుమారు రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం. అగ్ని ప్రమాదంలో బాధితులలో లావణ్య అనే బాలిక పదవ తరగతి పరీక్షలు రాస్తుండగా, ఆమె హాల్ టికెట్ కూడా మంటల్లో కాలిపోయింది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మంగళవారం గ్రామాన్ని సందర్శించి, కాలిపోయిన ఇళ్లను పరిశీలించారు. బాధిత కుటుంబాలకు నాలుగు బియ్యం బస్తాలు, నిత్యావసర సరుకులు అందజేశారు. అదేవిధంగా మండల ఎంఆర్వో (ఎమ్మార్వో)తో ఫోన్‌లో మాట్లాడి, బాధితులకు ప్రభుత్వం తరఫున తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమం లో గుల్లింకలో నాని, గంటా తేజ,సురపురెడ్డి రామకృష్ణ,నవణాసి విష్ణు,పంతం శివ, పాటి సుబ్బారావు, మద్యం శెట్టి వీరబాబు, ఊడి దుర్గాప్రసాద్,కాళ్ల శివ బోయిడ సాయ, తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులకు "కంబాల" చేయూత

## - రెండు కుటుంబాలకు 15,000

## రూపాయలు నగదు, 50 కిలోల బియ్యం పంపిణీ..



**గోకవరం మార్చి 31 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలోని భవాని నగర్ శివారులో కుంజాల రఘుపతి, కుటేటి దుర్గాలకు చెందిన రెండు తాటకిల్లు సోమవారం రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలిపోయాయి. ఈ విషయాన్ని కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగాఆయన అందుబాటులో లేనప్పటికీ ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రెండు కుటుంబాలకు 15,000 రూపాయలు నగదు, 50 కిలోల బియాన్ని ప్రకటించారువాటిని రామసేన సభ్యులు బీజేపీ నాయకులు బాధితుల వద్దకు వెళ్లి వారికి అందజేసి, వారిని పరామర్శించి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కంబాల శ్రీనివాసరావు బాధితులను వీడియో కాల్ ద్వారా పరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారుఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, నెల్లి శ్రీను, తుమ్మల బుజ్జి, పదిలం చక్రారావు, కాళ్ళ బుజ్జి, గంటా రాధాకృష్ణ, మండే గౌతమ్, అంబటి శ్రీను పోతుల కుమారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో

# సర్పంచ్‌లకు ఘన సన్మానం



ప్రత్తిపాడు/తుని,మార్చి31(ప్రజా ప్రతిభ):
ప్రజలకు చేరువగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఐదేళ్లు పదవీ కాలాన్ని పూర్తి చేసుకోనున్న సర్పంచుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు.ఏలేశ్వరం మండల సర్పంచుల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ మంగళవారం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ఆధ్వర్యంలో ఎంపీడీవో రామరాజు వర్మ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ,జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ కూటమి శ్రేణులతో కలిసి సర్పంచులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కరించి వారికి జ్ఞాపికలు,బట్టలు అందచేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ ఆయా గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల చేసిన కృషి అభినందనీయమన్నారు.భవిష్యత్తులో వారు మరెన్నో పదవులు చేపట్టి గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,పెంటకోట మోహన్,సుంకర సత్యనారాయణ,బుద్ధ సూర్య ప్రకాష్,భీశెట్టి అప్పలరాజు,సూతి వీరకృష్ణ ప్రసాద్,యిజనగిరి ప్రసాద్,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,పలివెల శ్రీనివాస్,పెంటకోట శ్రీధర్,పసల సూరిబాబు, నూకతాటి ఈశ్వరుడు,మండల పరిధిలో సర్పంచులు,ఎంపీటీసీలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రంప యర్రంపాలెం గ్రామంలో

# పలు కుటుంబాలకు కంబాల చేయూత

### - 40,000 రూపాయలు

### ఆర్థిక సహాయం, 200 కిలోల బియ్యం పంపిణీ





గోకవరం మార్చి 31( ప్రజా ప్రతిభ న్యూస్)
గోకవరం మండలం రంపయర్రం పాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి, ఇటీవలే మృతి చెందిన వారి కుటుంబాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన రాకుదిటి లక్ష్మీ నారాయణ కాలు విరిగిపోయింది. అతనికి కంబాల శ్రీనివాసరావు 5,000 రూపాయలు, 25 కిలోలు ప్రకటించారు. అలాగే తులసి సత్యనారాయణ భార్య వీర లక్ష్మీ ఇటీవలే మృతి చెందింది. అతని కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. బొల్లం వెంకటలక్ష్మి టీవి వ్యాధితో బాధపడుతుంది. ఆమెకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. పోలుమాటి రాణి, ఆమె భర్త దుర్గారావు ఇటీవలే మృతి చెందాడు. ఆమె కుటుంబానికి 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. ఈరెళ్ల అశ్విని కుమారుడికి రెండు చెవులు లేవు అతినికి 5,000 రూపాయలు, 25 కీలోల బియ్యం ప్రకటించారు. యడారి వెంకాయమ్మ ఇటీవలే మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. అంకం భర్తయ్య పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. అతినికి 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యం ప్రకటించారు. అదేవిధంగా గుర్రం జ్యోతి గర్భవతి ఆమెకు బంధువులు ఎవరూ లేరు. ఒంటరిగా జీవిస్తుంది. ఆమెకు 5,000 రూపాయలు, 25 కిలోల బియ్యాన్ని కంబాల శ్రీనివాసరావు ప్రకటించారు. సోమవారం సాయంత్రం గ్రామానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను రామసేన సభ్యులు పరామర్శించి, కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన నగదు, బియ్యాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, కాళ్ళ బుజ్జి, గంటా రాధాకృష్ణ, బత్తిన రామకృష్ణ, కాకర దుర్గారావు, గ్రామస్తులు, రామసేన సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.బి

# శ్రీ నారా చంద్రబాబు నాయుడుని కలిసి శ్రీ బత్తుల బలరామకృష్ణ

### - అభివృద్ధి కార్యక్రమాలకు

### సంబంధించి వినతులుఅందజేత





రాజానగరం మార్చి 31 (ప్రజా ప్రతిభ న్యూస్)
రాజానగరం నియోజకవర్గ పరిధిలోని పలు కీలక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శాసనసభ్యులు శ్రీ బత్తుల బలరామకృష్ణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వినతులను అందజేశారు. నియోజకవర్గ ప్రజలు, రైతులు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ క్రింది ప్రధాన అంశాలపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. 1. భూసేకరణ మరియు రెవెన్యూ సమస్యల పరిష్కారంకోరుకొండ రైతుల భూములు దేవాదాయ శాఖ ఖాతాలో సెక్షన్ 22- ఏ (1)(సి) కింద చేర్చబడ్డాయి. దీనివల్ల భూముల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున కాబట్టి ఇంకా మిగిలి ఉన్నా భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలని కోరారు.సీతానగరం మండలంలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం కోసం భూములిచ్చిన 94 మంది చిన్న, సన్నకారు రైతులకు గత 8 ఏళ్లుగా నష్టపరిహారం అందలేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 6 శాతం వడ్డీతో పరిహారం చెల్లించాలని, మిగిలిన భూములను 22- ఏ నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు.సాస్కి (ఎస్ ఏ ఎస్ సి ఐ) రోడ్లకు భూసేకరణ: కోరుకొండ మండలం మధురపూడి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మంజూరు చేసిన రెండు గ్రామీణ రోడ్ల నిర్మాణం కోసం 72 సెంట్ల భూమిని త్వరగా సేకరించి పనులు ప్రారంభించేలా చూడాలని కోరారు. 2. తాగునీటి ఎద్దడి నివారణ మరియు మౌలిక వసతులు కోరుకొండ, రాజానగరం మరియు సీతానగరం మండలాల్లో వేసవి కాలంలో తాగునీటి సమస్యలు రాకుండా కొత్త బోరు బావులు, ఆర్‌ఓ (=ా) ప్లాంట్లు మరియు పైప్‌లైన్ల మరమ్మతుల కోసం రూ. 209.50 లక్షలు (రూ. 2.09 కోట్లు) మంజూరు చేయాలని కోరారు.సీతానగరం మండలం పురుషోత్తపట్నంలో ఉంటూ సుమారు 3.5 లక్షల జనాభాకు దాహార్తి తీరుస్తున్న శ్రీ సత్యసాయి తాగునీటి పథకానికి తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు రూ. 1 కోటి రూపాయలు కేటాయించి శాశ్వత ప్రాతిపదికన పనిచేసేలా చూడాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లారు. 3. రహదారుల విస్తరణ మరియు భవనాల మరమ్మతులుచారిత్రాత్మక కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా కోరుకొండ - నాగంపల్లి రోడ్డును విస్తరించేందుకు రూ. 3.60 కోట్లు (రూ. 360 లక్షలు) నిధులు మంజూరు చేయాలని కోరారు.శ్రీరాంపురం - పోలీస్ క్వార్టర్స్ రోడ్డును డబుల్ లేన్‌గా మార్చడానికి రూ. 6.50 కోట్లు (రూ. 650 లక్షలు) నిధులతో పాటు, దివాన్ చెరువు రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా వెళు న్నందున 0.67 హెక్టార్ల అటవీ భూమిని కేటాయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.శిథిలావస్థకు చేరిన సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన బలోపేతం మరియు మరమ్మతుల నిమిత్తం రూ. 27.50 లక్షల నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 4. కోరుకొండ ఆలయాన్ని టిటిడి దత్తత తీసుకోవడంఎంతో పురాతనమైన మరియు పవిత్రమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాముఖ్యతను గుర్తించి, రాబోయే 2027 గోదావరి పుష్కరాల దృష్ట్యా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టి టి డి) చేత దత్తత తీసుకునేలా చర్యలు వేగవంతం చేయాలని కోరారు.ఎన్ డి బి రోడ్ పనులకు నిధులు మంజూరు చేయండి రాజానగరం నియోజకవర్గంలో ఎన్ డి బి నిధుల తో చేపట్టిన మూడు ముఖ్యమైన రహదారి పనులు 1.కాపవరం-ముగల్లా రోడ్ .చినకొండేపూడి నుండి చీపురుపల్లి రోడ్ 3.రాజానగరం నుండి గాదరాడ రోడ్ పనులు చేపట్టాలనీ కోరడం జరిగింది.రాజానగరం నియోజకవర్గ సమస్యలపై గౌరవ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తగిన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే శ్రీ బత్తుల బలరామకృష్ణ కి హామీ ఇవ్వడం జరిగింది

### ఆకివీడు ఘటన: హర్ష కుమార్ పరామర్శకు

### సీనియర్ నేత చింతా మోహన్ ను పంపిన అధిష్టానం



రాజమహేంద్రవరం, మార్చి 31 (ప్రజా ప్రతిభ) :
ఆకివీడు ఘటన నేపథ్యంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. 57 మంది దళితులపై కేసులు నమోదు చేసి, 21 మందిని సబ్‌జైలుకు తరలించిన పరిణామాల మధ్య ఘటనా స్థలం సందర్శనకు నిరాకరిస్తూ మాజీ ఎంపీ జి.వి. హర్ష కుమార్ ను గత రెండు రోజులుగా హౌస్ అరెస్ట్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఆయనను పరామర్శించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సీనియర్ నాయకుడు, తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ ను పంపింది.ప్రస్తుత పరిస్థితులపై చర్చించి, బాధితులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

### గిరిజన ఆచార సాంప్రదాయాలను

### కలగలిపే ఇటుకల పండగ.. పాజర్లతో సందడి





గుజ్జల మధుసూదన్. కొండిబ గ్రామ పెద్ద



గుజ్జల రామ్మూర్తి. కొండిబ ముఠా నాయక్

అనంతగిరి, న్యూస్ :అరకులోయ, మార్చి 31 ( ప్రజాప్రతిభ ):
అనంతగిరి మండలంలోని కొండిబా ముఠా ప్రాంతంలో ఘనంగా గిరిజన సంప్రదాయ ఇటుకల పండుగ ముఠా నాయక్ రామ్మూర్తి పూజారి అప్పలరాజు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఏడాది పొడవునా జరుపుకునే పండుగ వేడుకలన్నీ ఈ ఇటుకల పండుగలో ఇముడీకృతం కావడం దీని ప్రత్యేకత కాగా సంక్రాంతిలా భావించి అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను మూలకు చేరుస్తారు.ఉగాదిలా పంటను కొత్తకలుపుతారు. హోలీలా రంగుల్లో మునిగి తేలుతారు. దసరాను తలపించేలా ఆయుధ పూజ చేస్తారు. దీపావళిని తలదన్నేలా దీపకాంంతులతో కొండలను నింపేస్తారు. వేట కోసం కొండా కోనా సంచరిస్తూ తల్లి ఒడిలో తిరుగుతున్నట్టు సంతృప్తి పొందుతారు. కొన్ని ప్రాంతాల్లో తొమ్మిది, మరికొన్ని ప్రాంతలో పక్షం..ఇంకొని ప్రాంతాల్లో నెల రోజుల పాటు ఇటుకల పండగ వేడుకగా సాగుతుంది. పండగలో ప్రతీ ఘట్టం కీలకమే. గిరిజనుల ఆచార, సంప్రాదాయాలకు మచ్చుతునకగా నిలిచే 'ఇటుకల పండగ'పై గిరిజనులకు అపార నమ్మకం వారి ఆచార వ్యవహారాలకు అద్దం పట్టే సంస్కృతి.

# వ్యర్థాలతో వెలువడే దుర్గంధం

# నుంచి ఉపశమనం కలిగించండి

### - టోకూరు సర్పంచ్, గ్రామస్తులు డిమాండ్



అనంతగిరి,న్యూస్ : అరకులోయ, మార్చి 31 (ప్రజాప్రతిభ ):
టోకూరు గ్రామంలో డ్రైనేజీ వ్యర్థంతో వెలువడే దుర్గందం నుంచి వెంటనే పరిష్కరించాలని టోకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కిల్లో మోస్య గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.అనంతగిరి మండలంలోని టోకూరు పంచాయితీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) మరుగుదొడ్డి పూర్తిగా నిండిపోయి గ్రామంలో ఉన్న డ్రైనేజీ కాలువకు చేరడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల నుంచి వెలువడై దుర్గంధం పై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్య పరిష్కారం చేయాలని లేనిపక్షంలో మండల కేంద్రం వద్ద నిరసన చేపడుతామని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

### అంగన్వాడీలకు వేసవి

# సెలవులు ప్రకటించాలి



అనంతగిరి,న్యూస్ :అరకులోయ,మార్చి 31 (ప్రజాప్రతిభ ):
వేసవి తీవ్రత, వడగాలలును దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు సెలువు ఇవ్వాలని అంగన్‌వాడీ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కిల్లో మోస్య డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్స్??అండ్ హెల్పర్స్? పి మంజుల, సిహెచ్ కళావతి ?యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తూ సిడిపిఓ సుగుణకు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా పి మంజుల సిహెచ్ కళావతి మాట్లాడుతూ అంగన్‌వాడీ ఐక్యత వర్ధిల్లాలి, మే నెల సెలవులు ఇవ్వాలి, సిఐటియు జిందాబాద్, లేబర్ కోడ్లను రద్దు చేయాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రభుత్వ పాఠశాలలకు ఇస్తున్నట్లుగా మే మాసం సెలవులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సాగర సుమిత్ర శాంతిమణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాలలో వార్షికోత్సవం

## - ఘనంగా వీడ్కోలు వేడుకలు





**అరకులోయ, మార్చి 31(ప్రజాప్రతిభ ):**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, అరకు వ్యాలీ లో 2026 మార్చి 31వ తేదీన వార్షికోత్సవం ( యాన్యువల్ డే ) మరియు వీడ్కోలు వేడుకలు (ఫారెవెల్ డే ) అత్యంత ఘనంగా మరియు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి.చలపతి రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉన్నత లక్ష్యాలు, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. విద్యార్థినులు తమ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే, 2025-26 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రిన్సిపాల్ ప్రశంసాపత్రాలు (సర్టిఫికెట్స్ ) మరియు పతకాలు (మెడల్స్ ) అందజేసి అభినందించారు. విద్యా రంగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించడం జరిగింది. ఈ వేడుకల్లో విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలు మరియు ఇతర వినోదాత్మక ప్రదర్శనలతో అందరినీ అలరించారు. వీడ్కోలు కార్యక్రమం భావోద్వేగభరితంగా సాగి, విద్యార్థినులు తమ కళాశాల జ్ఞాపకాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అనంతగిరి సంత గంగులు సొంతం



**అనంతగిరి, న్యూస్ : అరకులోయ,మార్చి 31( ప్రజాప్రతిభ ):**

అనంతగిరి వారపు సంత నేటి నుంచి, చిన గంగులు సొంతమైంది. ఏప్రిల్ 1 తేదీ నుంచి 2027 మార్చి 31 వరకు ఆయన ఆధీనంలోనే ఉంటుంది.గ్రామసచివాలయంలో నేడు జరిగిన సంతవేలంపాటలో చిన గంగులు అనంతగిరి సంతని సొంతం చేసుకున్నారు. వేలంపాటలో ఇద్దరు వ్యక్తులు పాల్గొనగా, చినగంగులు అధిక మొత్తంలో వేలంపాడి, సొంతం చేసుకున్నాడు. సంతదుకాణలు,స్థానికంగా ఉన్న వివిధ రకాల దుకాణాలు, వ్యాపారాలపై కూడా ఆశీలు వసూలు చేసుకునే అధికారం చిన గంగులుకి దక్కింది. స్థానిక సర్పంచ్ సోమెల రూతు అధ్యక్షతన జరిగిన సంత వేలంపాట ఇఓపిఅండ్ ఆర్ డి, పి.నరసింహారావు. పంచాయతీ సెక్రెటరీ దేవా సమక్షంలో ప్రశాంతంగా జరిగింది. సెక్రెటరీ దేవా మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధిలో సంత ఆదాయం కూడా పాలు పంచుకొంటుందన్నారు. వేలంపాటలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కాలం చెల్లిన ట్రావెల్ బస్సులను రిటైర్ చేయాలి

## - లేదా అప్ గ్రేడ్ చేయాలి

### - తోట జీవన్న, జిల్లా కార్యదర్శి, సిపిఐ(ఎమ్ ఎల్ )రెడ్ స్టార్

**అనంతగిరి, మర్చి 31(ప్రజాప్రతిభ ):**

కాలం చెల్లిన ట్రావెల్ బస్సులను రిటైర్ చేయాలి. లేదా అప్ గ్రేడ్ చేయాలని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్, పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న డిమాండ్ చేశారు. పార్వతీపురం పట్టణంలో సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులైన బొత్స మోహనరావు,గరుగుబిల్లి సూరయ్య లతో జరిపిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల మార్కాపురం వద్ద ట్రావెల్ బస్సు దగ్ధమైన సంఘటన,మరియు వరుసగా జరుగుతున్న ట్రావెల్ బస్సుల ప్రమాదాలు,దహనాలు చోటు చేసుకున్న కారణాలు అనేకం ఉన్నాయన్నారు. పాత బస్సులు సరిగ్గా మెయింటెనెన్స్ లేకుండా నడపడం,ఇంధన లీకేజీలు ఉన్నా యాజమాన్యం పట్టించుకోక పోవడం,రెగ్యులర్ చెక్ చేయకపోవడం,ఫిట్నెస్ సర్టిఫికెట్ లేకుండా బస్సులు నడపడం .ఈ ఘటనలలో అధికారుల నిర్లక్ష్యం .కొంతమంది అధికారులు కాసులకు కక్కుర్తి పడటం వలన ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలకు కారుకులౌతున్నారు. డ్రైవర్లకు సరైన ట్రైనింగ్ లేకపోవడం, తక్కువ జీతాలకు వస్తున్నారని కొంతమంది ట్రావెల్ యాజమాన్యం ట్రైనింగ్ లేకపోయినా డ్రైవర్లను తీసుకోవడం,రవాణా అధికారులు,అగ్నిమాపకశాఖ అధికారులు రెగ్యులర్ మెయింటెనెన్స్ చేయకపోవడం వలన కూడా ప్రమాదాలకు దారి తీస్తున్నవి. ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి బాధ్యతగా క్రింది వాటిని అమలు చేస్తే కొంతవరకు ప్రమాదాలనైన నివారించవచ్చని అన్నారు. 1)రెగ్యులర్గా మెయింటెనెన్స్ చేయించాలి. 2)పాత బస్సులను ఉపయోగించకుండా కొత్త లేదా ఫిట్నెస్ ఉన్న వాహనాలు మాత్రమే నడపాలి. 3)ప్రతి బస్సులో తప్పనిసరిగాఫైర్ఎక్స్టింగ్విషర్ మర్జెన్సీ ఎగ్జిట్ ఫస్ట్ ఎయిడ్ కిట్ డ్రైవర్,కండక్టర్కు సేఫ్టీ ట్రైనింగ్ ఇవ్వాలి. 4)అధికారులు బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ కఠినంగా




ఇవ్వాలి. 5)తరచుగా రాండమ్ ఇన్స్పెక్షన్స్ చేయాలి. 6)రూల్స్ పాటించని ట్రావెల్స్పై ఫైన్ లేదా లైసెన్స్ క్యాన్సిల్ చేయాలి. 7)ప్రమాదాలపై విచారణ చేసి కారణాలు బయటపెట్టాలి. 8)డ్రైవర్ ం యజమాని ం అధికారులు కలిసి పనిచేస్తేనే ప్రమాదాలు తగ్గుతాయి. 9)అధికారులు రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా చేయాలి. 10)ప్రతి బస్సులో ఫైర్ స్లో అలారం ఉండాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని,ఇకపై విధిగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సిపిఐ(ఎమ్ ఎల్ ) రెడ్ స్టార్ పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నది.

# పదవి విరమణ చేసిన “ఉపాధ్యాయునికి” ఘన సన్మానం



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మార్చి 31 ప్రజా ప్రతిభ**

రింతాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ స్టడీస్ ఉపాధ్యాయుడు చల్లంగి సన్యాసిరావు మాస్టర్ పదవి విరమణ చేయుచున్నందున మంగళవారం పాఠశాల వద్ద పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.రింతాడ గ్రామ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ కార్యక్రమంలో పాల్గొని సన్యాసిరావు మాస్టర్ ని శాలువాతో ఘనంగా సన్మానించి ఆయనకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకమును బహుకరించారు. ప్రభుత్వ ఉద్యోగిగా 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించి,ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవిస్తూ ఆదివాసి సమాజానికి మేధోపరమైన సేవలు అందించాలని కోరుతూ శుభాకాంక్షలు పలువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర,వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,తోటి ఉద్యోగులు,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందితో పాటు నాయకులు బొబ్బిలి లక్ష్మణ్,జల్లి సుధాకర్, బొబ్బిలి వెంకటరావు, పాత్రికేయులు,పాఠశాల విద్యా కమిటీ మరియు విద్యార్థులు, బంధువులు,తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేటలో ‘స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర’ స్ఫూర్తి.. ఇంటింటికీ చెత్త డొక్కుల పంపిణీ

## - తడి-పొడి చెత్త వేరుపాటుకు నడుం బిగించిన పంచాయతీ





**పాయకరావుపేట, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బృందావనం కాలనీ ఏరియాలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేసే అలవాటును ప్రజల్లో పెంపొందించే లక్ష్యంతో ప్రతి ఇంటికీ చెత్త డొక్కులను పంపిణీ చేశారు.గ్రామ సర్పంచ్ గారా ప్రసాద్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, పాయకరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షుడు యాళ్ల వరహాల బాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్, జనసేన నాయకుడు తోట నగేష్, సీనియర్ నాయకుడు గుటూరి శ్రీను, జనసేన వీర మహిళ పద్మ, పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. డొక్కుల పంపిణీతో పాటు చెత్తను వేరు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని చెత్త రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ఈ చర్య కీలకమని, ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని పాలకవర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగిసింది.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం ఏర్పాటు



**మడుగుల/చిడికాడ మార్చి 31 ప్రజా ప్రతిభ**

చుక్కాపల్లి గ్రామంలో మాడుగుల వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి సౌజన్యంతో పశు సంవర్ధక శాఖ వారు ఉచిత మెగా పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అధ్యక్షత వహించారు.ఈ శిబిరానికి మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు,పెద్ద గోవాడ,పశు వైద్యాధికారి డా. మణి లక్ష్మణ్, కండివరం పశు వైద్యాధికారి డా.అచ్.గణేష్ రెడ్డి, చీడికాడ వైద్య అధికారిని డాక్టర్, కే,రాఘవమ్మ, వైద్య సేవలు అందించారు.ఇందులో భాగంగా ఏఎంసీవైస్ చైర్మన్ గోవింద్, చిడికాడ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పోతల చిన్నం నాయుడు , గ్రామ సర్పంచ్ మధ్య లక్షణమ్మ దేవానంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్రీ వరహాలు రాజు, రేఖ వెంకటరమణ గారు, అల్లం కుమారి,రమణ,మార్కెట్ కమిటీ కార్యదర్శి, ఎస్ బంగార్రాజు పాల్గొన్నారు. పాల సంఘం అధ్యక్షులు పేరపు కొండబాబు, ఎంపిటిసి సుంకరి తిరుమల నాయుడు,ఎల్ఎస్ఏ సంతోష్ , పశు సంవర్ధక సహాయకులు, జె, సత్య, ఎస్.గంగ నాయుడు, కి.రాజేష్ ఎం,శ్రీనివాసరావు కె ,అర్జున్ మూర్తి, పాడి రైతులు గ్రామంలో ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.శిబిరానికి హాజరైన పశువుల చికిత్స ల వివరాలు :లబ్ధి పొందిన పాడి రైతులు -62ఆవులు -45గేదెలు - 32గొర్రెలకు మరియు మేకలకు-701) గర్భకోశ చికిత్సలు - 422) చూడి పరీక్షలు - 223) నట్టల నివారణ -30 4)గాలికుంటు వ్యాధి టీకాలు -88 5) ఎదకి రాని పశువులు - 28 6)70 గొర్రెలకు మరియు మేకలకు పాములు మందు పంపిణీ చేయడం జరిగింది.ఈ శిబిరాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులకు అశ్రద్ధ చేయకుండా సకాలంలో వైద్యం చేయించుకోవాలని అలాగే లేగదూడలకు సకాలంలో ఏలిక పాము మందులు పట్టాలని, చూలు కట్టని ఆవులకు,గేదెలకు ఈ శిబిరంలో అందించే ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని సూచించడం జరిగినది.సుమారు 60 మంది పాడి రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్ పాకెట్లు, లివర్ టానిక్ లు ఇవ్వడమైనది.అనంతరం డాచిట్టినాయుడు మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే పశువులకు లింగ నిర్ధారిత వీర్యాన్ని ఉపయోగించి పశువులకు చూలు కట్టించుకోవాలని సూచించడం జరిగింది. డా. మని లక్ష్మణ్ మాట్లాడుతూ వేసవి లో పశువుల పెంపకం మరియు యాజమాన్య పద్ధతులు రైతులకు వివరించారు.

# గోడిచెర్ల పిఏసిఎస్ ద్వారా రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

## - సొసైటీకి రూ.9 లక్షల కమిషన్.. అభివృద్ధి బాటలో పయనం - చైర్మన్ దార్ల కృష్ణ



**నక్కపల్లి, మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

గోడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ద్వారా 2025-26 సంవత్సరంలో రైతుల నుంచి 30,968 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సొసైటీ చైర్మన్ దార్ల కృష్ణ మంగళవారం (పిఎసిఎస్) ద్వారా తెలిపారు. మొత్తం 1,206 మంది రైతులకు సంబంధించి రూ.4 కోట్ల 14 లక్షలను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేసిందని చెప్పారు.రైతులకు సేవలందించడం ద్వారా సంఘానికి రూ.9 లక్షల కమిషన్ లభించిందని, ఇంత పెద్ద మొత్తంలో కమిషన్ రావడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. దీంతో సొసైటీ అభివృద్ధి పథంలో నడుస్తున్నదని చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు.

**సంఘం కార్యకలాపాల వివరాలు:**

1. సంఘం ద్వారా సుమారు రూ.14 కోట్ల వ్యాపారం జరుగుతోంది. 2. వరి సాగు పెట్టుబడి నిమిత్తం క్రాప్ లోన్స్ కింద రూ.50,000 అందిస్తున్నారు. 3. ఎస్టిఆర్ లోన్స్ కింద ఒక ఎకరానికి రూ.5 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తున్నారు. 4. సొసైటీలో అప్పు ఉన్న రైతులకు మరణానంతర క్లైమ్ ఇన్సూరెన్స్ పరిమితిని పెంచారు. గతంలో 60 సంవత్సరాలు పైబడిన వారికి రూ.15,000 ఉండగా, ఇప్పుడు రూ.25,000కి పెంచారు. అదేవిధంగా 60 ఏళ్లలోపు వారికి రూ.30,000 నుంచి రూ.50,000కి పెంచినట్లు చైర్మన్ దార్ల కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ తో పాటు , బ్యాంకు డైరెక్టర్లు ప్రగడ బుజ్జి, చిట్టూరి గోవిందు, బ్యాంక్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల కలిగే

# అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

### గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి బ్యూరో(కలెక్టరేట్ ) మార్చి 30:**

కౌమార దశలో( చిన్న వయసులో) గర్భం దాల్చడం వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన "కౌమార దశలో గర్భధారణ – కారణాలు మరియు దుష్ప్రభావాలు అవగాహన" గోడ పత్రికలను జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, డి ఆర్వో వై.సత్యన్నారాయణ రావు ల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఇంకా అక్కడక్కడా బాల్య వివాహాలు జరుగుతుండటం విచారకరమని, దీనివల్ల బాలికలు శారీరక, మానసిక సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కౌమార దశలో గర్భధారణ (టీనేజ్ ప్రెగ్నెన్సీ ) వల్ల కలిగే అనర్థాలపై మండల, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ముఖ్యంగా యువత ను చైతన్యం చెయ్యాలని అధికారులను ఆదేశించారు.గోడ పత్రికలో వివరించిన విధంగాకారణాలు: లైంగిక అవగాహన లోపం, బాల్య వివాహాలు, పేదరికం మరియు సరైన తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు.దుష్ప్రభావాలు: చిన్న వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లి, శిశువు ఇద్దరికీ ప్రాణాపాయం కలగడమే కాకుండా, పోషకాహార లోపం, మానసిక ఒత్తిడి మరియు విద్యకు దూరం కావడం వంటి తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు.మన బాధ్యత: బాల్య వివాహాలను అరికట్టడం, బాలికల విద్యను ప్రోత్సహించడం



మరియు అనుమానాస్పద సంఘటనలపై తక్షణమే అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజాన్ని నిర్మించాలని కలెక్టర్ కోరారు.ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మహిళా భివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి సూర్య లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ హైమావతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటన షెడ్యూల్

**నక్కపల్లి, మార్చి 31, (ప్రజా ప్రతిభ) :**




రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత వంగలపూడి ఏప్రిల్ 1న (బుధవారం) నక్కపల్లి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారిక షెడ్యూల్ విడుదలైంది.ఉదయం 7 గంటలకు అప్పల పాయకరావుపేటలో జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేయనున్నారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు బోదిగలం ఆర్ అండ్ ఆర్, కాలనీలో నూతన గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై గృహాలను ప్రారంభిం చనున్నారు.ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

## గూడుపమ్మను దర్శించుకున్న ఎస్ఐ సన్నిబాబు దంపతులు



**నక్కపల్లి, మార్చి 31, (ప్రజా ప్రతిభ) :**

రేబాక గుడుపమ్మ తల్లి పండగ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతోంది. ఈ మహోత్సవ సందర్భంగా నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సన్నీ బాబు దంపతులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు., ఎస్సై దంపతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.గుడుపమ్మ తల్లి పండగను పురస్కరించుకుని ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ప్రత్యేక అలంకరణలు, పూజా కార్యక్రమాలతో ఆలయం కళకళలాడుతోంది

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ.. ఏర్పాట్లు పూర్తి


### - నాతవరం ఎంపీడీవో ఎంఎస్. శ్రీనివాస

**నాతవరం, మార్చి,31,(ప్రజా ప్రతిభ)**



ఏప్రిల్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నాతవరం ఎంపీడీవో ఎంఎస్.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 10,891 మంది పింఛన్ దారులు ఉన్నారన్నారు. వీరికి గాను రూ.4కోట్ల 57 లక్షల 72వేలు మంజూరు అయిందన్నారు. బుధవారం ఉదయం 6. 30 గంటల నుంచి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు ఇంటి వద్ద ఉండి పెన్షన్లు తీసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.

## రెండు రోజుల జీతం కట్ పై అంగన్వాడీల ఆగ్రహం.. నక్కపల్లి లో ధర్నా



**నక్కపల్లి, మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

ఏప్రిల్ 2న విజయవాడలో జరిగిన 'చలో విజయవాడ' ధర్నాలో పాల్గొన్నందుకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు ఒక రోజు జీతం కట్ చేయగా, అనకాపల్లి జిల్లాలో మాత్రం రెండు రోజుల వేతనం కోత విధించడంపై అంగన్వాడీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి నిరసనగా మంగళవారం నక్కపల్లి ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.అంగన్వాడీలకు నెలకు అందుతున్న వేతనం రూ.11,500 మాత్రమే. ఇందులో రెండు రోజుల జీతం కట్ చేసి రూ.10,659 మాత్రమే జమ చేయడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. "చాలీచాలని జీతంతోనే కుటుంబాలు నెట్టుకొస్తున్నాం. మా న్యాయమైన డిమాండ్ల కోసం చేసిన ధర్నాకు ఇలా రెండు రోజుల వేతనం కోత విధించడం అన్యాయం" అని అంగన్వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మే నెల మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించాలని, అలాగే కనీస వేతనం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్ట్ అధ్యక్షులు చిన్నమ్మలు, సుబ్బలక్ష్మి, రమణమ్మ, లక్ష్మి, తులసి, నూకరత్నం, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతంపాలెం గూడుపమ్మ తల్లి జాతర మహోత్సవం





**నక్కపల్లి, మార్చి 31,( ప్రజా ప్రతిభ ) :**

మండలంలో సీతంపాలెం గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ గూడుపమ్మ తల్లి జాతర మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామస్థులు, చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్, రాష్ట్ర జనసేన పార్టీ కార్యదర్శి బోడపాటి శివదత్ విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామ పెద్దలు, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ, గ్రామ దేవతల జాతరలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఇటువంటి ఉత్సవాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. భక్తుల భక్తి శ్రద్ధలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డిపోలో భారీ తూకాల తేడా

### - సివిల్ సప్లై డైరెక్టర్

### ఆకస్మిక తనిఖీలో వెలుగు చూసిన అవకతవకలు



**నక్కపల్లి , మార్చి 31, (ప్రజా ప్రతిభ) :**

పట్టణంలోని మూడో నెంబర్ రేషన్ డిపోపై రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివధత్ మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీల్లో నిత్యావసర సరుకుల తూకాల్లో భారీ వ్యత్యాసాలు బయటపడ్డాయి.అధికారుల పరిశీలనలో డిపోలో నిల్వ ఉన్న 1,700 కిలోల రాగులు, 300 కిలోల పంచదార తదితర సరుకుల తూకాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ అవకతవకలపై డైరెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.రేషన్ డిపోల్లో పారదర్శకత కొరవడినట్టు ఈ ఘటన మరోసారి రుజువు చేస్తోందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



**మాడుగుల మార్చి 31 ప్రజాప్రతినిధి**

మాడుగులలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మంగళవారం తుడుంవీధి నుంచి దుర్గాలమ్మ ఆలయం వరకు, అలాగే దుర్గాలమ్మ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులకు సంబంధించి రూ.15 లక్షల నిధులను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంజూరు చేశారని గ్రామ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ తెలిపారు.

## గర్నికం దళిత కాలనీకి మంచినీరు సమస్య పరిష్కారం చేయాలి

### - ఖాళీ బిందెలతో దళిత మహిళలు ఆందోళన





**రావికమతం, మార్చి 31, ప్రజా ప్రతిభ.**

అనకాపల్లి జిల్లా రావికమతం మండల కేంద్రానికి అర కిలోమీటర్ దూరంలో దళిత కాలనీ ఉంది. ఈ కాలనీలో 30 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం జల జీవన్ మెషిన్ ద్వారా మంచినీరు. కోసం ఇంటింటి కోలాలు నిర్మాణం చేశారు. కుళాయిలకు నీరు ఇవ్వలేదు.. కొళాయిలు దిష్టిబొమ్మలాగా ఇంటి ముందుని ఉన్నాయి తప్ప నీరు రావడం లేదు కాలనీలో పిల్లలు. నీలు కోసం అనేక ఇబ్బందులు గురవుతున్నారు. మూడు చేతి బోర్లు ఉన్నాయి. రెండు బోర్లు పనిచేయడం రెండు గంటల పాటు బోరిని కొడితే గాని మీరు రావడం లేదు దీనివల్ల వృద్దులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మంచినీళ్ల కోసం. రోజువారి కూలి పనులు కూడా మానుకుంటున్నారు. ప్రభుత్వ వెంటనే మా దళిత కాలనీకి మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని. లేకపోతే మండల అభివృద్ధి కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో ఆందోళన నిర్వహిస్తాము. వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం. (కె వి పి ఎస్) వ్యతిరేక పాట కమిటీ ఆధ్వర్యంలో దళిత మహిళలు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలియజేయడం జరిగింది. జగన్ జీవన్ రాయి ఏప్రిల్ నాలుగో తేదీ లోగా మంచినీటి సమస్య పరిష్కారం చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే గోవిందరావు. కెవిపిఎస్ నాయకులు సిహెచ్ సూరిబాబు. సిహెచ్ రాజు. సెవెంటి బాల తదితరులు పాల్గొన్నారు.

# కులం అడ్డుగా... ప్రాణం బలిగా!

## - గిరిజన యువతి ఆత్మహత్య ఘటనపై పోలీసుల విచారణ వేగవంతం
## - నిందితుడిపై చర్యలకు బంధువుల డిమాండ్







**దేవరాపల్లి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రం దేవరాపల్లిలో చోటుచేసుకున్న గిరిజన యువతి దూసరి లక్ష్మి ఆత్మహత్య ఘటన ఉద్రిక్తతకు దారి తీసింది. ప్రేమ పేరుతో మోసం జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. మంగళవారం పోలీస్ ఉన్నతాధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు.మృతురాలి తండ్రి పెంటయ్య ఫిర్యాదు మేరకు అనకాపల్లి ఇన్‌ఛార్జ్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, కె.కోటపాడు సీఐ కె.కృష్ణ, ఎస్ఐ వి.సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. యువతి ఉరివేసుకున్న గదిని క్లూస్ టీమ్ పరిశీలించి పలు ఆధారాలను సేకరించింది. ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా, మృతురాలి బంధువులు మంగళవారం పెద్ద సంఖ్యలో దేవరాపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ కూతురిని దేవరాపల్లికి చెందిన కొల్లి లోకేష్ అనే యువకుడు ప్రేమ పేరుతో వంచించి మోసం చేశాడని, పెళ్లి విషయానికి వచ్చేసరికి కులం పేరుతో నిరాకరించాడని తండ్రి పెంటయ్య ఆరోపించారు. ఈ అవమానాన్ని తట్టుకోలేక మనస్తాపంతోనే లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచిన లక్ష్మి మృతితో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. తల్లిదండ్రులు, ఇద్దరు తమ్ముళ్లు, చెల్లిని పోషిస్తున్న ఆమె మరణంతో కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరింది. ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని తల్లిదండ్రులు వేడుకున్నారు.ఈ ఘటనపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డి. వెంకన్న మాట్లాడుతూ.. నిష్పక్షపాత విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద పరిహారం కల్పించడంతో పాటు రూ.25 లక్షల నష్టపరిహారం, రెండు ఎకరాల భూమి, కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

## పట్టాలు తప్పిన మిల్క్ ట్యాంకర్ బోగి

### - విజయవాడ నుండి చెన్నై, తిరుపతి రైలు మార్గంలో రైళ్ళు ఆలస్యం





**నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా మనుబోలు మండలం కొమ్మలపూడి రైల్వే స్టేషన్ సమీపంలో పాల ట్యాంకర్ లతో వెళుతున్న వ్యాగెన్ లు ట్రాక్ పై అదుపుతప్పి ఓ వైపుకు ఒరిగిపోయాయి,దీంతో పలు రైళ్ల రాకపోకలు కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి తిరుమలకు పాలు తీసుకెళుతున్నట్టు సమాచారం. రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు మొదలుపెట్టారు.

## ఆలయాల అభివృద్ధిపై దేవాదాయశాఖ అధికారులతో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్ష

**నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):**

నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు, శ్రీవాణి ట్రస్టు ద్వారా నూతన ఆలయాల నిర్మాణం మొదలైన అంశాలపై మంత్రి ఆనం చర్చించారు.జిల్లాలోని ప్రముఖ ఆలయాల్లో కోట్లాది రూపాయలతో



జరుగుతున్న పనుల పురోగతి మంత్రి ఆనం వివరాలు తెలుసుకున్నరు.నూతన ఆలయాల పునర్నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు.సమావేశానికి హాజరైన రీజనల్ జాయింట్ కమిషనర్ ఆజాద్, అసిస్టెంట్ కమిషనర్ కోవూరు జనార్దన్‌రెడ్డి, వివిధ ఆలయాల ఈవోలు పాల్గొన్నారు.

## తోటపల్లి గూడూరులో ఆక్రమణలు అభివృద్ధికి ఆటంకం

### - ప్రభుత్వ భూముల రక్షణ బాధ్యత అధికారులదే
### - సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి
### - సర్వేపల్లి నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులుకు శంకుస్థాపనలు





**నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):**

బాటలు, కాలువ కట్టలు, శ్మశానాలు ఆక్రమణకు గురవుతుంటే ఏం చేస్తున్నట్టు ఆక్రమణల తొలగింపు విషయంలో కఠినంగా వ్యవహరించాలి.తోటపల్లి గూడూరు మండలం పాపిరెడ్డిపాళెంలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.పాపిరెడ్డిపాళెంలో రూ.43 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లతో పాటు సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య కట్టించిన రెండు చావిడిలను ప్రారంభించిన సోమిరెడ్డి.శ్మశానానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైన విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఆక్రమణల తొలగింపునకు వెంటనే చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు సోమిరెడ్డి ఆదేశించారు.శ్రీ కనకమ్మ దేవస్థానాన్ని, శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజల నిర్వహణ మా సొంతూరితో సమానమైన పాపిరెడ్డిపాళెంలో అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది.ఈ గ్రామ అభివృద్ధికి ఆల్తూరి మహేష్ రెడ్డి, గిరీష్ రెడ్డి అండదండలు కూడా ఎప్పుడూ ఉంటాయి.2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలోనూ గ్రామంలో రూ.2.50 కోట్ల నిధులతో చాలా అభివృద్ధి పనులు చేశాం.ఈ రోజు కూడా రూ.43 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించాం.శ్మశాన అభివృద్ధి పనులకు శాంతా బయోటెక్ అధినేత రూ.10 లక్షలు అందిస్తానని ప్రకటించారు.శ్మశానానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు నా దృష్టికి తెచ్చారు.వెంటనే ఆక్రమణలు తొలగించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించాను.ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా రక్షించాల్సిన బాధ్యత అధికారులదే అని సోమిరెడ్డి తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజు



**రోలుగుంట, మార్చి 31, ప్రజా ప్రతిభ.**

మండలంలోని కొండపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్లు మరియు నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణ పనులకు ఆయన శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేసి, శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.?ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...?ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.?తాగునీటి ఇబ్బందులు కలగకుండా వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపడుతున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు వెచ్చించి రోడ్ల అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.?ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**హాజరైన ప్రముఖులు:**

ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి, తమ సమస్యలను వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏ.కొత్తపల్లిలో పంచాయతీ పాలకవర్గానికి ఘన సత్కారం

### - పదవీకాలం ముగింపు సందర్భంగా శాలువాలతో సన్మానం



**దేవరాపల్లి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు పదవీకాలం ముగియనుండడంతో ఏ. కొత్తపల్లి గ్రామంలో ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను మంగళవారం ఘన సత్కారం నిర్వహించారు. శాలువాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యదర్శి ఉదయభాస్కర్ సమన్వయంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ చింతల సత్య వెంకట రమణతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు సచివాలయ సిబ్బంది, పాలకవర్గ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట రమణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన పురోగతిని వివరించారు. గ్రామ అభివృద్ధి, పాలనలో సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైవాడ కాలువలో నాచును తొలగించిన లష్కర్లు



**దేవరాపల్లి, మార్చి 31 (ప్రజా ప్రతిభ):**

రైవాడ జలాశయం నుంచి విశాఖ నగర పాలక సంస్థకు సరఫరా అయ్యే త్రాగునీటి కాలువలో నాచు మళ్లీ పేరుకుపోవడంతో తొలగింపు పనులను చేపడుతున్నారు. ఇటీవల ఎడమ ప్రధాన కాలువలో నాచును తొలగించినప్పటికీ, ఈ కాలువలో యథావిధిగా పూడిక పేరుకుపోవడం గమనార్హం. 0వ కిలోమీటరు నుంచి 1వ కిలోమీటరు వరకు సుమారు 30 మంది లష్కర్లు నాచును తొలగించి ఒడ్డుకు తరలించారు. టర్న్ సిస్టం పరిధిలో నాచు తొలగింపు చర్యలు కొనసాగుతున్నప్పటికీ, నిరంతరం పేరుకుపోవడం సమస్యగా మారింది.ఈ పనులు పర్యవేక్షకులు జోజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.నీటి ప్రవాహం సాఫీగా ఉండేందుకు తరచూ శుభ్రపరిచే చర్యలు అవసరమని అధికారులు సూచిస్తున్నారు.

# కృత్రిమ మేధస్సుపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం

పలమనేరు మార్చి 31( ప్రజా ప్రతిభ)

పలమనేర్ పట్టణంలో గల ఎస్ వి సి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు మంగళవారం కృత్రిమ మేదస్సుపై విద్యార్థులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు పలమనేర్ పోలీస్ సబ్ డివిజనల్ అధికారి డేగల ప్రభాకర్ ముఖ్య అతిథులకు హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పి.ఎం ఉష పథకంలో భాగంగా ఎస్ కే పి డిగ్రీ కళాశాల గుంతకల్లు వారి సహకారంతో కృత్రిమ మేధస్సు(ఎఐ) విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. నేటి ప్రపంచీకరణ వ్యవస్థలో ఏ ఐ వంటి కృత్రిమ పరిజ్ఞానం అన్ని రంగాల్లో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. డి.ఎస్.పి డేగల ప్రభాకర్ మాట్లాడుతూ ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ఎంతో దోహద పడుతుందని అందుకే విద్యార్థులు ఇప్పటినుండి ఇలాంటి టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం



డి.ఎస్.పి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ నందీశ్వరయ్య, ఐక్వ కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**- ఏ.ఎస్.ఎల్. నిర్వహణలో భాగంగా వింజమూరు లో ఏర్పాట్ల పరిశీలన**

**- జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్ల.**





నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 1న (బుధవారం) వింజమూరు పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వింజమూరు పర్యటన సందర్భంగా పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ..జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, జేసీ మొగిలి వెంకటేశ్వర్లు.. లతో కలిసి ఏ ఎస్ ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటి లైజన్) నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా వింజమూరు హెలిప్యాడ్ నుండి ప్రారంభం అయిన ఏ.ఎస్.ఎల్. కాన్వాయ్ పాతూరు చెరువు బండ్, నార్త్ ఎస్సీ కాలనీలో నిర్వహించే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ లబ్ధిదారుల గృహాలు, ప్రజా వేదిక, కేడర్ సమావేశ వేదిక, తిరిగి హెలిప్యాడ్ కు చేరుకుంది. అందులో భాగంగా ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రాంతాలను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులంతా బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ మేరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, కావలి ఆర్డిఓలు పావని, ఎలేష, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టుకు చేరుకున్న హైస్పీడ్ బోటు



నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రత్యేక చొరవతో కాకినాడ హార్బర్ నుంచి నెల్లూరు జిల్లాకు హైస్పీడ్ బోటును మత్స్యశాఖ అధికారులు తీసు కొచ్చారు.326 హెచ్‌పి హైస్పీడ్ బోటుతో గంటకు 18 కి.మీ. వేగంతో నిరంతరం గస్తీ కాస్తూ, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల మత్స్యకారుల అక్రమ వేటకు అడ్డుకట్ట వేశారు.వీడియో రికార్డింగ్ సౌకర్యం గల బైనాక్యూలర్లు, హెవీ ఫోక్స్ లైట్లతో తమిళనాడు, పాండిచ్చేరి మత్స్యకారుల కదలికలపై నిరంతరం నిఘా చేపట్టారు.ప్రస్తుతం సముద్రతీరంలో మూడు బోట్లతో పహారా కాస్తున్న టాస్క్‌ఫోర్సు బృందాలు.... రాత్రి వేళల్లో బృందాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నరు.మరో నూతన హైస్పీడ్ బోటు కొనుగోలుకు కలెక్టర్ ఆదేశించారు.మత్స్యకారుల సంక్షేమం, భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుంది అని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

## ఐ. టీ. డి. ఎ ద్వారా శివశంకర్ కుటుంబానికి ఆర్థిక సాయం



వెంకటగిరి, మార్చి31(ప్రజా ప్రతిభ ):

తిరుపతి జిల్లా, దక్కిలి మండలం, మోపూరు ఎ ల్లంపల్లి పంచాయతీ, కోక్కేసు పాలెం ఎస్టి కాలనీ లో నివాసముంటున్న ఈగ శివ శంకర్ ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి వెన్నెముక విరిగి మంచానికే పరిమితమై,కుటుంబ పోషణ కూడా భారమైంది. గ్రామస్తుల ద్వారా సమస్య తెలుసుకున్న యానాదుల సంక్షేమ సంఘం, తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల మల్లికార్జునరావు ఐ. టీ. డి. ఎ పి. వో శ్రీనివాస రావు కు ఈగ శివశంకర్ పడుతున్న బాధను కుటుంబం అనుభవిస్తున్న కష్టాలను వివరించడం జరిగింది. మంగళవారం తిరుపతి జిల్లా, డి. టీ. డెబేల్యూ. ఓ సోము రాజు ద్వారా ఐ. టీ. డి. ఎ తరుపున 10,000 రూపాయలు చెక్కును బాధితుడు ఈగ శివశంకర కు యానాదుల సంక్షేమ సంఘం, తిరుపతి జిల్లా అధ్యక్షుడు, తలపల చెంచు మల్లికార్జున రావు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇండ్ల మల్లికార్జున, మాజీ డి. వి. యం. సి నెంబర్ మోపూరు అడిగుయ్య, జిల్లా అధ్యక్షురాలు ఎలుగోటి రేవతి, ఉపాధ్యక్షురాలు పనబాకుల కల్పన, గిరిజన నాయకులు తుమ్మూరు శ్రీనివాసులు, నల్లగొండ్ల వెంకటాద్రి పాల్గొన్నారు.

## వెదురు సాగు గురించి అవగాహన పెంచుకోవాలి



పెద్దపంజాణి మార్చి 31(ప్రజాప్రతిభ).

పెద్దపంజాణి మండలంలో మహిళ సమాఖ్య పెద్దపంజాణి వారి ఆధ్వర్యములో వెదురు సాగు పై మండలములోని సంఘమిత్రలకు మరియు గ్రామ సమాఖ్య అధ్యక్షులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఈ ట్రైనింగ్ ఇంద్రసి ఫౌండషన్ నుండి కుసుమ గారు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది,ముఖ్యంగా వెదురు సాగు చేయడం వలన సంఘాలలో ఉన్న మహిళలకు అదనపు ఆదాయం కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశం, ఈ వెదురు సాగుకు మెట్ట భూములు లేదా వెస్ట్ ల్యాండ్ కనీసం 37 సెంట్లలో 60 మొక్కలు నాటుకోవలసి ఉంటుంది, అలాగే ఈ పంట సాగుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అనగా ( గుంతలు తవ్వడానికి. మొక్కలు కొనడానికి. మొక్కలు నాటుకోవడానికి. ఆ మొక్కలకు నీళ్లు పెట్టడానికి. ఆ పంటను కాపాడుకోవడానికి (వాచ్ అండ్ వార్డ్) కాపలా కూలి అన్నియూ కూడా ఉపాధి హామీ పథకం ద్వారా రెండు సంవత్సరాల పాటు బిల్లులు ఇవ్వడం జరుగుతుంది, ఈ పథకము మండలములోని సన్న మరియు చిన్న కారు రైతులు అందరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఎపిఎం టి .నీరజ తెలియజేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు పి . సునంద ఏపీఎం టీ . నీరజ ఏ పివో మురగేష్ , సిసి లు ప్రకాష్ రెడ్డి. పవన్ కుమార్. కొండారెడ్డి. రజిత. బాలు నాయక్ అలాగే మండలములోని అందరు సంఘమిత్రలు మరియు అందరు వి వో అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## స్మశాన వాటికల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలి

**- స్మశాన వాటికల స్థలాలు కబ్జా కాకుండా కాపాడాలని వినతి..**

**- మాజీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య...**



వెంకటగిరి, మార్చి 31(ప్రజా ప్రతిభ ):

వెంకటగిరి పట్టణములోని స్మశాన వాటికలకు సంబందించిన స్థలాలు కబ్జాకు గురికాకుండా కాపాడటంతో పాటు,స్మశాన వాటికల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వైసీపీ నియోజకవర్గ ఆర్. టీ. ఏ విభాగం అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య తెలిపారు.ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ ఇటీవల వెంకటగిరి మున్సిపాలిటీలోని 25వార్డులకు సంబందించిన 17స్మశాన వాటిక స్థలాలను తాను పరిశీలించడం జరిగిందని, కొన్ని చోట్ల కొంత స్థలం కబ్జాలకు గురికావడం జరిగిందన్నారు. కొన్ని వాటిల్లో కనీస మౌళిక వసతులైన నీటి బోరు,రోడ్డు,ప్రహరీ గోడ, చిన్న షెడ్ సైతం లేకపోవడంతో వారు కర్మ కృతులు కార్యక్రమం నిర్వహించెం దుకు చాలా ఇబ్బందులు గురి అవుతున్నారని తెలిపారు. ఈ విషయం పై వెంకటగిరి మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## పని కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి...బాలాజీ ఎంపీడీవో



పెద్దపంజాణి మార్చి 31(ప్రజాప్రతిభ).

కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27 ప్రారంభమవుతున్నందున పని కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో బాలాజీ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీబీ జి రామ్ జి పథకం అమలు ఆలస్యం అవుతున్నందున కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంను ఏప్రిల్ నెల చివరి వరకు పొడిగించబడినది కావునా పెద్దపంజాని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను విరివిగా ఉపయోగించుకోని సొంత ఊరులోనే ఉపాధి పొందాలని తెలిపారు.2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పనులను ముందుగానే గుర్తించి ఆమోదం పొందిన నేపథ్యంలో, ఏప్రిల్, మే, జూన్ నెలలలో ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని, ప్రతి జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి 100 రోజుల ఉపాధి కల్పించుటకు చర్యలు తీసుకోబడినవని వారి స్వగ్రామంలోనే, వారి సొంత భూములలో లేదా ప్రభుత్వ భూములలో కాలువలు, కుంటలు, చెరువుల అభివృద్ధి వంటి పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగినదితెలిపారు.ఈ -కె వై సి ఆధారిత హాజరు నమోదు కొరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మేట్ లను నియమించడం జరిగింది. వేసవి కాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పని ఉదయం 6 నుంచి 11 లోపు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల మధ్యలో పనులు చేసుకోవాలని తెలిపారు కమ్యూనిటీ పనులు జరుగు పనుల వద్ద క్షేత్ర సహాయకులు మరియు మెట్లు ద్వారా నీళ్లు, నీడ, ఫస్ట్ ఎయిడ్ సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కెన్సెస్ కంపెనీకి టీడీపీ నేత మధుసూదన్ రెడ్డి 'మాస్' వార్నింగ్

## కెన్సెస్ కంపెనీకి టీడీపీ
## నేత మధుసూదన్ రెడ్డి 'మాస్' వార్నింగ్
## అసత్య ప్రచారాలు చేస్తే ఖబడ్దార్!

నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):

తనపై అసత్య ఆరోపణలు చేస్తూ, రాజకీయంగా కించపరచాలని చూస్తున్న కెన్సెస్ కంపెనీ యాజమాన్యానికి వాకాడు మండల టీడీపీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కంపెనీ తీరును తీవ్రంగా ఎండగట్టారు. గత కొంతకాలంగా కెన్సెస్ కంపెనీ అక్రమాలకు పాల్పడుతూ, సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ధ్వజమెత్తారు. అబద్ధపు ప్రచారాలతో తన వ్యక్తిత్వానికి, పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బాధ్యులపై కఠినమైన పరువు నష్టం దావా వేస్తానని స్పష్టం చేశారు.?ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గత 35 ఏళ్లుగా ఈ ప్రాంతంలో మాగుంట ఆక్వా ఫార్మ్స్, బాలాజీ ఆక్వా వంటి కంపెనీలు రైతులతో ఎంతో స్నేహపూర్వక వాతావరణంలో ఉండేవని గుర్తు చేశారు. అయితే, గత నాలుగేళ్లుగా కెన్సెస్ కంపెనీ పెత్తనం పెరిగిపోయిందని, అక్రమ మార్గాల్లో భూములను కబ్జా చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే సుమారు 300 ఎకరాల ప్రభుత్వ భూములను, చెరువులను, చివరకు దేవాలయ భూములను కూడా వదలకుండా ఆక్రమించుకున్న చరిత్ర కెన్సెస్ కంపెనీదని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ భూములనే వదలని మీరు, ఒకవేళ వివాదంలో ఉన్న భూమి మీదే అయితే ఇన్నేళ్లు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన సూటిగా ప్రశ్నించారు.?ప్రస్తుతం వివాదాస్పదం చేస్తున్న 4 ఎకరాల 77 సెంట్ల భూమికి సంబంధించి ఆయన స్పష్టతనిచ్చారు. సదరు భూమి తిరుమూరు శ్రీనివాస్ రెడ్డి సాగులో ఉందని, అది ఆయన పట్టా భూమి అని తెలిపారు. 2022వ సంవత్సరంలో అప్పటి ఎమ్మార్వో పద్మావతి ఆ భూమిపై శ్రీనివాస్ రెడ్డికి 'ఎంజాయ్‌మెంట్



స్కెచ్' కూడా ఇచ్చారని ఆధారాలతో వివరించారు. రైతుకు చెందిన భూమిపై కన్నేసి, ఇప్పుడు లేనిపోని డ్రామాలు ఆడుతూ తనను ఈ వివాదంలోకి లాగడం వెనుక దురుద్దేశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.?పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు చేసే ఏ ప్రయత్నాన్ని అయినా గట్టిగా తిప్పికొడతామని, కెన్సెస్ కంపెనీ తన వైఖరి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. సామాన్యులను వేధించడం మానుకోవాలని, అవాస్తవ ప్రకటనలు చేస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని 'ఖబడ్దార్' అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

## కుప్పం మండలం
## కృష్ణదాసినపల్లి పంచాయతీ పరిధిలోని..
### - మటార్లపల్లి దళితవాడలో పౌర హక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ చిట్టిబాబు గారి అధ్యక్షతన నివసించారు..



కుప్పం మార్చ్ 31 (ప్రజా ప్రతిభ)

జరిగింది. ఈ సందర్భంగా పౌర హక్కుల దినోత్సవం యొక్క ఉద్దేశాలను వివరించారు.పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు పౌర హక్కుల పరిరక్షణ, సమానత్వం, న్యాయం వంటి ముఖ్య లక్ష్యాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎం.పీ. ప్రకాష్ మాట్లాడుతూ, దళితుల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ డిప్యూటీ ఎంపీడీవో సోషల్ వెల్ఫేర్ మీనాక్షి గారు శ్రీనివాసులు పంచాయతీ సెక్రెటరీ వీఆర్వో మండల శాఖ అధికారులు, మటార్లపల్లి దళితవాడకు చెందిన యువకులు మరియు ఎస్సీ హాస్టల్ వార్డెన్ ప్రసాద్ విలేజ్ సర్వేయర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ సమావేశం



బంగారుపాళ్యం.మార్చి 31. ప్రజా ప్రతిభ)

చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం మండలంలోని మంగళవారం ఉదయం సర్వసభ్య సమావేశం ఎంపీపీ అమరావతి అధ్యక్షతన నిర్వహించారు. మండలంలో కొంతమంది సర్పంచులకు సమావేశానికి నోటీసులు అందజేయలేదని సర్పంచులు వాపోయారు. ఈ విషయంపై సభ్యులు సమావేశంలో అడగ్గా అధికారులు ఇదిగో వస్తారు అదిగో వస్తారు అని నామమాత్రానికి అధికారులకు వత్తాసు పలుకుతూ చెప్పారు. ఈ విషయంపై రెవిన్యూ ఎన్నో సమస్యలు ఉన్న ఒకరు కూడా ఆ సమస్యను పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని సభ్యులు వాపోయారు. అనంతరం హౌసింగ్ డిపార్ట్మెంట్లో కొంతమందికి కొన్ని సమస్యలు ఉన్నాయని సమస్యలు అడగాలని సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఎంపీపీ అమరావతి, జడ్పీటీసీ సోమశేఖర్, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ టు జెకె జయ కుమార్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోకో ప్రకాష్ నాయుడుకు, ఎంపీడీవో మహేష్ కు విన్నవించగా అధికారులు ఎవరు సమాధానం చెప్పలేదు. ఇందులో వెలుగు, ఉపాధి హామీ, పంచాయతీ రాజ్ పి ఆర్ ఓ,విద్యాశాఖ అధికారులు మాత్రం కొంతమంది సర్పంచులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.మండలంలో మీరు సక్రమంగా పనిచేస్తున్నారా అని సభ్యులు తెలిపారు.ఈ సర్వసభ సమావేశంలో కొంతమంది సక్రమంగా సమాధానం చెప్పక మరి కొంతమంది సమాధానం చెప్పారని సభ్యులు వాపోయారు. మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెలుతురు చేను సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇంతవరకు బంగారుపాళ్యం బస్టాండ్ ఏరియాలో ప్రజలకు అందుబాటులో మరుగుదొడ్లు లేకపోవడం, వీటిపై అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఎవరు పట్టించుకోకపోవడంపై, నిధులు ఉన్న దుర్వినియోగం చేస్తూ ప్రజలకు కావలసిన వసతులు కల్పించలేదని, ఒకవైపు శనివారం సంతకు వచ్చే ప్రజలు మరుగుదొడ్ల పట్ల ఒక కిలోమీటర్ పైగా వెళ్లాల్సి వస్తుందని ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తెలిపిన ఎవరు పట్టించుకోకపోవడంపై సర్పంచుల సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం మండల అధికారులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లపై
## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమగ్ర పరిశీలన





నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):

ఏప్రిల్ 1న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వింజమూరు పర్యటన సందర్భంగా ప్రజావేదిక వద్ద చేపట్టిన ఏర్పాట్లను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ స్వయంగా సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా , జిల్లా ఎస్పీ అజిత తో కలిసి ఏర్పాట్ల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే , కార్యక్రమం నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా భద్రతా చర్యలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన సౌకర్యాలు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి ప్రతి అంశాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.వింజమూరులో జరిగే ఈ ముఖ్యమంత్రి పర్యటనను ప్రజలకు ఉపయోగకరంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక దృష్టి సారిస్తూ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## రైలు నుంచి దూకి దొంగ మృతి



నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):

రైళ్లలో చోరీలకు పాల్పడుతూ పోలీసుల తనిఖీలు భయంతో రైలు నుంచి దూకి దొంగ మృతి చెందిన సంఘటన శ్రీకాళహస్తి సమీపంలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తిరుపతి నుంచి కాకినాడ వెళుతున్న ఎక్స్ ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న ఓ మహిళ మెడలో బంగారు ఆభరణాలను ఓ వ్యక్తి అపహ రించాడు. బాధితురాలి ఆన్లైన్ ఫిర్యాదు మేరకు నెల్లూరు సర్కిల్ రైల్వే పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి రైలు పట్టాలపై మృతి చెంది ఉండగా రైల్వే పోలీసులు గుర్తించారు. విచారణలో భాగంగా బాధితురాలు తెలిపిన పోలికలు మృతి చెందిన వ్యక్తికి సరిపోవడం చోరీకు పాల్పడిన ఆభరణాలు మృతుని వద్ద లభించడంతో ఇతనే చోరీలకు పాల్పడిన వ్యక్తిగా నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి ఉత్తరాఖండ్ ప్రాంతానికి చెందిన వాడని ఈ కేసు పై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని నెల్లూరు సర్కిల్ జి ఆర్ పి సీఐ అన్నంగి సుధాకర్ గూడూరు రైల్వే పోలీస్ స్టేషన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు.

## ఉపాధి పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో



పెద్దపంజాణి మార్చి 31(ప్రజాప్రతిభ).

పెద్దపంజాణి మండలం నందు కొలతూరు మరియు తుర్లపల్లి గ్రామ పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీవో బాలాజీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వేతన దారులతో మాట్లాడుతూ వేసవిదృష్ట వేతనదారులందరూ ఉదయం 6 గంటల నుండి 11 గంటల మధ్యలో పనులు చేసుకోవాలని తెలిపారు ప్రస్తుతం రోజు వారి వేతనం 307 రూపాయలు చెల్లించడం జరుగుతుందని వేతనదారులు అందుకు సరిపడా పరిణామం లో పనులు చేసుకుని పూర్తి వేతనం పొందాలని తెలిపారు. రేపటినుండి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఎక్కువమంది వేతనదారులు పనులకు హాజరయ్యేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు వీరితో క్షేత్ర సహాయకులు ఈశ్వరయ్య వరప్రసాద్ పాల్గొన్నారు.

## కోగిలేరు సర్పంచ్‌కి సన్మానం



పెద్దపంజాణి మార్చి 31(ప్రజాప్రతిభ).

పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవీ విరమణ ముగియనున్నది.మండలంలోని పత్రికా విలేకర్ల ఆధ్వర్యంలో కోగిలేరు పంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు కి దుష్యలవలు కప్పి సన్మాన కార్యక్రమం జరిగింది.అతని గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో పత్రికా మండల అధ్యక్షుడు రెడ్డి ప్రసాద్,ఉపాధ్యక్షుడు ప్రకాష్.పాల్గొన్నారు.

## ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్‌కు
## "విశిష్ట అతిథి" "ఉగాది పురస్కార గౌరవ సత్కారం
### - ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం. 2026





కోట మార్చి 31 ప్రజా ప్రతిభ

నెల్లూరు జిల్లా కోటతెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ మహానగరంలో రవీంద్ర భారతి ఆడిటోరియం నందు మంగళవారం తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో లిపరాభవనామ తెలుగు ఉగాది పురస్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గౌరవ విశిష్ట అతిథిలిగా మరియు లిఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారం 2026 ను నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన స్వర్గీయ విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి గారి పేరిట ఏర్పాటైన ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ గారికి అందించి షీల్డ్, సర్టిఫికెట్, ప్రశంసా పత్రం, దుశ్యాలువ, శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఘనంగా సన్మానించారుఈ సందర్భంగా ఈ పురస్కార కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు ఎం వి రావు ఫౌండేషన్ నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేదల ప్రజల హృదయాలను దోచుకొని చిరస్థాయిగా నిలిచి పోయారని కొనియాడారు.తనకు అందిన ఈ ఉగాది పురస్కారం ద్వారా మనం ఫౌండేషన్ అధినేత చక్రవర్తి గారికి ప్రత్యేక అభినందనలు లీలా మోహన్ కృష్ణ వ్యక్తం చేశారు. ఎం.వి. రావు.ఫౌండేషన్ అధినేత ముప్పవరపు లీలామోహన్ కృష్ణకు వారి శ్రేయోభిలాషులు బంధువులు సన్నిహితులు అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ ప్రతిపాదించిన క్లాసిక్ డాన్సర్ శ్రీమతి సురభి శారద, నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం గుండ్ల పాలెం ఎంపీపీ పాఠశాల ఆదర్శ ఉపాధ్యాయని శ్రీమతి శివ కవి. ప్రసన్న కుమారి, సీనియర్ జర్నలిస్ట్ పాశం ఏడుకొండలు, ప్రముఖ కొరియోగ్రాఫర్, విలక్షణ నటుడు నరేష్ టిట్ల బాయ్, తిరుపతి పట్టణానికి చెందిన యూట్యూబ్ ఛానల్ వికలాంగుల సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి మధులత, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి చెందిన యువతరం సేవా సమితి నిర్వాహకులకు మనం ఫౌండేషన్ ద్వారా ఉగాది పురస్కారాలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు.

# మృతుడి పార్థవదేహానికి నివాళులర్పించిన కొప్పాల రఘు

## వైభవంగా శ్రీ సీతా రాముల కల్యాణ మహోత్సవం ...



**వెంకటగిరి, మార్చి 31 (ప్రజా ప్రతిభ ):**
వెంకటగిరి పట్టణం పోలీస్ స్టేషన్ ప్రక్కన కచ్చేరి వీధి లోని శ్రీ సీతా రామ మందిరంలో మంగళవారం శ్రీరామనవమి వేడుకలలో భాగంగా అర్చకులు కమల్ ఆధ్వర్యంలో రాత్రి 8గంటలకు ఆలయ కమిటీ సభ్యులు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం తమాటం హనుమంత రావు కుటుంబ సభ్యులు సౌజన్యంతో కనుల పండుగగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## సంతనూతలపాడులో స్కూటీ దగ్ధం

**- షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ):**
ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని పెద్ద చెరువు కట్ట సమీపంలో ఉన్న వాటర్ ప్లాంట్ దగ్గర ఓ స్కూటీ అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. వాహనదారుడు గాంధీ పార్థ వర్ధన్ కంపెనీ నుంచి పాల ప్యాకెట్లు తీసుకుని గ్రామాలకు సరఫరా చేసేందుకు బయలుదేరాడు. ప్రయాణం మధ్యలో వాహనం అసాధారణంగా వేడెక్కుతున్నట్లు గమనించి, వెంటనే రోడ్డుపక్కన ఆపాడు. కొద్దిసేపట్లోనే వాహనంలో నుంచి పొగలు ఎగసిపడి, అనంతరం మంటలు చెలరేగాయి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ అగ్నిప్రమాదం జరిగినట్లు స్థానికులు అనుమానిస్తున్నారు. మంటలు వేగంగా వ్యాపించడంతో వాహనాన్ని పూర్తిగా రక్షించేందుకు అవకాశం లేకపోయింది. క్షణాల్లోనే స్కూటీ పూర్తిగా కాలిపోయింది. సమీపంలో ఉన్న ప్రజలు వెంటనే స్పందించి, మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు తీవ్రంగా ఉండటంతో వాహనం పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. వాహనాలను తరచుగా పరిశీలించుకోవాలని, ముఖ్యంగా విద్యుత్ సంబంధిత లోపాలను నిర్లక్ష్యం చేయరాదని నిపుణులు సూచిస్తున్నారు.

## ఓటరు లిస్టుపై అప్రమత్తంగా ఉండాలి

**- వైవీ సుబ్బారెడ్డి**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ):**
రాష్ట్ర రాజకీయాల్లో మారుతున్న పరిస్థితుల మధ్య ఓటరు జాబితాపై, ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. పార్టీ బలోపేతంతో పాటు నియోజకవర్గ స్థాయిలో,సమన్వయకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. గుంటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. అయినప్పటికీ పార్టీ శ్రేణులు ఎక్కడా వెనుకడుగు వేయలేదని, భయపడకుండా నిలబడ్డాయని పేర్కొన్నారు. ఓటరు లిస్టుపై ప్రత్యేకంగా స్పందించిన ఆయన, అనుకూల ఓట్లను తొలగించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ప్రతి నాయకుడు, కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని, ఓటరు జాబితాను పరిశీలిస్తూ తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలను మోసం చేసిన విధానాన్ని గ్రామ స్థాయి వరకు వివరించాలని సూచించారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి గత ఏడాది దారుణంగా మారిందని, ప్రభుత్వం సరైన సహాయం అందించలేదని పేర్కొన్నారు. గతంలో పంటలకు గిట్టుబాటు ధర లేకపోతే ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, జోగి రమేష్ ఇళ్లపై జరిగిన దాడులను ఆయన ఖండించారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, భయపెట్టే ప్రయత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి అంశంపై కూడా ఆయన తీవ్రంగా స్పందించారు. 2028 నాటికి రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతూనే అసెంబ్లీలో తీర్మానం ఎందుకు తీసుకువచ్చిందని ప్రశ్నించారు. ఇది ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయ చర్యగా అభివర్ణించారు. అమరావతి పేరుతో ఇప్పటికే భారీ స్థాయిలో భూములు సేకరించారని, రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్ల అభివృద్ధి పూర్తి కాలేదని అన్నారు. రహదారులు, మౌలిక వసతులు పూర్తి కాకుండానే మరోసారి భూముల సేకరణకు ప్రభుత్వం ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాజధాని నిర్మాణానికి భారీగా నిధులు అవసరమవుతాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దానికి అనుకూలంగా లేదని అభిప్రాయపడ్డారు. అమరావతి పేరుతో టెండర్లు పిలిచి దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. అసెంబ్లీ తీర్మానం కూడా అదే దిశగా తీసుకున్న చర్యగా విమర్శించారు. మొత్తం మీద పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకి వెళ్లి వాస్తవాలను తెలియజేయాలని, ప్రతి అంశంపై స్పష్టత ఇవ్వాలని వైవీ సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే రోజుల్లో పార్టీ మరింత బలపడేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**మృతుడు కొప్పాల బాల అంకయ్య అంతిమయాత్రలో పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ బృందం.**
**మృతుడి హత్య వెనక అగ్రకులస్తుడు వ్యూహం.**
**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యాడ్ చేయాలి.**







**నెల్లూరు బ్యూరో మార్చి 31(ప్రజా ప్రతిభ):**
నెల్లూరు రూరల్ సబ్ డివిజన్ పరిధిలోనే కొడవలూరు పోలీస్ స్టేషన్ లిమిట్స్ నందు గండవరం గ్రామ సమీప పొలాల్లో నిన్న జరిగిన జంట హత్యల ఘటనలో అన్యాయంగా హంతకుల చేతిలో హత్యకు గురి కాబడిన బుచ్చి మండలం, కాగులపాడు గ్రామం కాపురస్తులు కొప్పాల బాల అంకయ్య పార్థవ దేహానికి ఘనంగా నివాళులర్పించిన ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు, జిల్లా విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు. ఈ సందర్భంగా మృతుడు కొప్పాల పాలఅంకయ్య అంతిమయాత్రలో వారి బృందంతో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి కారణమైన అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ హత్యకు కారణమైన కుందుర్తి వెంకటేష్ వివాహేతర సంబంధం కారణం వల్ల ఏర్పడిన వ్యక్తిగత గొడవలే కారణమని కొప్పాల బాల అంకయ్యకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ హంతకులు అత్యంత దారుణంగా హతమార్చడం బాధాకరమైన విషయం అని తెలిపారు. మృతుల హత్య వెనక ఓ అగ్రకులస్తుడు వ్యూహం. అందరూ ఒకే కులానికి చెందినవారైనప్పటికీ వారి వెనకాల ఓ అగ్రకులానికి చెందిన వ్యక్తి వ్యూహమే ఈ హత్యకు కారణాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుందుర్తి వెంకటేశ్వర్లుకు ఆ యొక్క అగ్రకులాల వ్యక్తితో పాత కక్షలు ఉన్నట్లు తెలిసింది. కొప్పాల బాల అంకయ్యకు గడ్డి చుట్టే సొంత మిషన్ ఉన్నందువల్ల దగదర్తి, కొడవలూరు, బుచ్చి, విడవలూరు మండలాల ప్రాంతాల్లో వరి కోతలు సమయంలో రైతులతో మాట్లాడుకుని పొట్టకూటికోసం గడ్డి చుట్టే మిషన్ రన్ చేసేవాడు. ఈ క్రమంలో తన మిషన్ కు డీజల్ కావలసి వచ్చి గండవరం దగ్గరలో ఉన్న పెట్రోల్ బంకు వెళ్లే క్రమంలో రాత్రి సమయంలో కుందుర్తి వెంకటేశ్వర్లు వెంటపెట్టుకొని బైక్ తిరిగి పెద్దపుత్తేడు గ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో కుందుర్తి వెంకటేశ్వర్లుతో పాటు కొప్పాల బాలఅంకయ్యను 10మందికి పైగా అడ్డగించి బలమైన మారణ ఆయుధాలతో హంతకులు దాడి చేసి హతమార్చడం జరిగి ఉంటుందని తెలిపారు. వారి వ్యక్తిగత కక్షలకు బాలఅంకయ్యకు ఎలాంటి సంబంధం లేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్త పరిచారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని యాడ్ చేయాలి. కొప్పాల బాలఅంకయ్య హత్యకు గల కారణాల గురించి నెల్లూరు రూరల్ డి.ఎస్.పి ఘంటమనేని శ్రీనివాస రావుతో ఫోన్లో సంప్రదించగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకే కుందుర్తి బాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హంతకులపై క్రైమ్ నెం.21/2026గా కేసు నమోదు చేయబడిందని ఇందుకుగాను అత్యంత ప్రాధాన్యతగా తీసుకున్న జిల్లా ఎస్పీ ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ముద్దాయిల ఆచూకీ కొరకు మెరుపు చర్యలు చేపట్టి హత్యకు కారకులైన ముద్దాయిలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో అగ్రకులానికి చెందిన ముద్దాయి పేరు ఆధారంగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పి ఓ ఎ యాక్ట్ ను కూడా యాడ్ చేసే విధంగా జిల్లా కలెక్టర్ ని మరియు జిల్లా ఎస్పీ ని కలిసి కొప్పాల బాల అంకయ్య కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని బాధితుల తరఫునుంచి కొప్పాల రఘు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు వీ. వెంకటేశ్వర్లు, ఆత్మకూర్ కన్వీనర్ మస్తాన్, వెంకట్రావు, రామయ్య, రవి, అశోక్, కళ్యాణ్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్‌ను కలిసిన ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మార్చి 31(ప్రజా ప్రతిభ).**
మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ యమ్ విజయ సునీత, ఐ.ఏ.ఎస్ ని యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పెండింగ్ అభివృద్ధి పనులు, రహదారులు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై చర్చించారు. సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కలెక్టర్ సునీత సానుకూలంగా స్పందించారు.

## త్రిపురాంతకం గొల్లపల్లిలో సచివాలయం ఖాళీ

**- అధికారుల కోసం ఎదురు చూస్తున్న గ్రామస్తులు.**




**యర్రగొండపాలెం ఆర్ సి ఇంచార్జ్/ డి ప్రసాద్ రెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ).**
త్రిపురాంతకం మండలం గొల్లపల్లి గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద అధికారులు లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివిధ పనుల కోసం సచివాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురు చూస్తున్నప్పటికీ, ఎనర్జీ అసిస్టెంట్ తప్ప మరెవ్వరూ హాజరు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ప్రకారం, సచివాలయంలో అవసరమైన సేవలు అందకపోవడంతో రోజువారీ పనులు నిలిచిపోతున్నాయి. సంబంధిత అధికారులు సమయానికి కార్యాలయానికి హాజరు కావడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ



విషయంపై ఉన్నతాధికారులు స్పందించి, సచివాలయంలో సిబ్బంది హాజరు పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## రేపటి నుంచి తొలిదశ

# జనగణన ప్రారంభం



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31,(ప్రజా ప్రతిభ):**
దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియలో భాగంగా తొలిదశ గృహ సమాచార సేకరణ కార్యక్రమం రేపటి నుంచి ప్రారంభం కానుంది. ఈ దశలో ప్రతి ఇంటిని సందర్శించే సర్వేయర్లు కుటుంబాలకు సంబంధించిన ప్రాథమిక వివరాలను నమోదు చేయనున్నారు. ఈ సందర్భంగా గృహంలో నివసిస్తున్న సభ్యుల సంఖ్య, వారి పేర్లు, లింగం, కుటుంబ యజమాని వివరాలు సేకరిస్తారు. కుటుంబ యజమాని ఏ వర్గానికి చెందినవారు అనే అంశంపై కూడా సమాచారం నమోదు చేయనున్నారు. షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ, ఇతర వర్గాలకు చెందిన వివరాలు నమోదు చేయడం ద్వారా సామాజిక నిర్మాణంపై స్పష్టత తీసుకురానున్నారు. ఇంటి నిర్మాణానికి సంబంధించిన వివరాలు కూడా నమోదు చేయనున్నారు. గదుల సంఖ్య, ఇంటిలో నివసిస్తున్న వివాహిత జంటల సంఖ్య వంటి అంశాలు సర్వేలో భాగం కానున్నాయి. అదనంగా, ఇంటిలో లభ్యమయ్యే సదుపాయాలు, ఆస్తులు, ఆదాయ వనరులపై సమాచారం సేకరించనున్నారు. ఆధునిక సౌకర్యాల వినియోగంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్టాప్, కంప్యూటర్, స్మార్ట్ఫోన్ వినియోగం వంటి అంశాలు నమోదు చేయనున్నారు. అలాగే సైకిల్, స్కూటర్, మోటార్ సైకిల్, మోపెడ్, కారు, జీపు, వ్యాను వంటి వాహనాల వివరాలు కూడా నమోదు చేయనున్నారు. జనగణన ప్రక్రియకు సంబంధించి భవిష్యత్తులో సంప్రదింపుల కోసం ఇంటి యజమాని ఫోన్ నంబరు కూడా నమోదు చేయనున్నారు. సేకరించిన సమాచారం ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, వనరుల సరైన పంపిణీకి ఉపయోగపడనుంది. ప్రజలు సరైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని అధికారులు సూచించారు. జనగణన విజయవంతంగా నిర్వహించడానికి ప్రతి కుటుంబం సహకరించాలని కోరుతున్నారు.

## మార్కాపురం విద్యుత్

# సర్వీసు నంబరులు మార్పులు

**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మార్చి 31 ( ప్రజా ప్రతిభ)**
మార్కాపురం జిల్లా ఏర్పాటులో భాగంగా ఏప్రిల్ ఒకటి నుంచి మార్కాపురం సర్కిల్ పరిధిలో విద్యుత్ సర్వీసు నంబర్లు మారాయని ఇంతకుముందు 4 తో ప్రారంభమయ్యే సర్వీస్ నెంబర్లు ఇకపై 7తో ప్రారంభమవుతున్నాయి. ఉదాహరణకురి 4222101000123 స్థానంలో 7222101000123 గా మారుతుంది. కనుక విద్యుత్ వినియోగదారులందరూ గమనించి బిల్లులు చెల్లించే విషయంలో 4కు బదులుగా 7 ఉపయోగించి సహకరించగలరు.

# ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.

## - నిత్యావసరాలకు రెక్కలు, కాగుతున్న నూనెలు, ఉడకనంటున్న పప్పులు

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం సోషల్ మీడియా వైస్ ప్రసిడెంట్, షైక్ అయూబ్ అలీ మాట్లాడుతూ,రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసర సరుకుల ధరలు సామాన్య ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ముఖ్యంగా వంటనూనెల ధరలు రోజురోజుకు పెరుగుతూ కుటుంబ బడ్జెట్‌ను దెబ్బతీస్తున్నాయి. కడుపునిండా భోజనం కూడా భారంగా మారుతున్న పరిస్థితి నెలకొంది. పేద, మధ్యతరగతి ప్రజల జీవన విధానం తీవ్ర సంక్షోభంలో పడింది.నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ గణాంకాల ప్రకారం 2024 జూన్ నుంచి 2026 మార్చి వరకు వంటనూనెల ధరలు గణనీయంగా పెరిగాయి.వేరుశెనగ నూనె, ఆవ నూనె, సోయా, సన్‌ఫ్లవర్, పామాయిల్ ధరలు ఒక్కో నెల పెరుగుతూ వచ్చాయి.2024 మధ్యలో 160 నుంచి 170 రూపాయల మధ్య ఉన్న ధరలు, 2026 మార్చి నాటికి 210 నుంచి 225 రూపాయల వరకు చేరుకున్నాయి. కొన్ని రకాల నూనెలు 180 నుంచి 190 రూపాయల మధ్య విక్రయమవుతున్నాయి.ఇక పప్పుల ధరలు కూడా సాధారణ ప్రజలకు అందని ద్రవ్యాలుగా మారాయి. పప్పు, నూనె వంటి ప్రాథమిక అవసరాలు పెరగడంతో వంటగది ఖర్చులు సుమారు 50 శాతం వరకు పెరిగినట్లు వినియోగదారులు చెబుతున్నారు. కంచంలోకి అన్నం ముద్ద కూడా సరిగా రాకుండా పరిస్థితి దిగజారిందని వారు వాపోతున్నారు.ధరల నియంత్రణపై పాలకుల ప్రకటనలు వాస్తవానికి దూరంగా ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ధరలను అదుపులో ఉంచుతామని ఇచ్చిన హామీలు అమలు కాలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.మార్కాపురంలో వైస్సార్సీపీ సామాజిక మాధ్యమ విభాగం ఉపాధ్యక్షుడు షైక్ అయూబ్ అలీ మాట్లాడుతూ, నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కూటమి నాయకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని విమర్శించారు.ధరలను అదుపులోకి తీసుకురావడంలో పూర్తిగా చేతులెత్తేశారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ధరల నియంత్రణపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అవసరమైన సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పేదల జీవితం మరింత దుర్భరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



2024 జూన్-2026 మార్చి మధ్య రేట్లు (రూపాయల్లో)

| నెల | వేరుశనగ | ఆవనూనె | వనస్పతి | సోయా | సన్‌ఫ్లవర్ | పామాయిల్ |
|---|---|---|---|---|---|---|
| జూన్ | 165.89 | 167.08 | 110.80 | 144.17 | 110.75 | 90.76 |
| జూలై | 164.63 | 160.79 | 108.47 | 139.27 | 112.15 | 90.72 |
| ఆగస్టు | 166.81 | 156.29 | 110.03 | 131.49 | 114.94 | 92.89 |
| సెప్టెంబర్ | 170.44 | 161.95 | 113.54 | 129.82 | 120.96 | 101.20 |
| అక్టోబర్ | 175.44 | 169.96 | 129.82 | 130.65 | 143.36 | 125.16 |
| నవంబర్ | 176.84 | 175.27 | 134.63 | 139.11 | 154.78 | 134.66 |
| డిసెంబర్ | 174.14 | 176.85 | 136.99 | 145.36 | 156.56 | 137.92 |
| (2025) జనవరి | 173.89 | 181.77 | 145.47 | 144.89 | 155.54 | 136.38 |
| ఫిబ్రవరి | 175-185 | 182 | 147 | 145.08 | 158 | 140-146 |
| మార్చి | 185-200 | 191 | 152.25 | 155.27 | 158 | 135-140 |
| ఏప్రిల్ | 181.06 | 181.09 | 150.85 | 162.20 | 161.17 | 142.19 |
| మే | 178.93 | 184.61 | 153.32 | 163.48 | 163.70 | 136.42 |
| జూన్ | 173.43 | 183.41 | 153.22 | 160.40 | 162.99 | 129.61 |
| జూలై | 169.94 | 187.33 | 146.26 | 156.44 | 160.11 | 124.95 |
| ఆగస్టు | 169.20 | 186.83 | 142.28 | 152.45 | 160.68 | 123.60 |
| సెప్టెంబర్ | 169.56 | 191.99 | 142.35 | 154.46 | 161.62 | 125.58 |
| అక్టోబర్ | 169.12 | 192.16 | 141.91 | 153.45 | 162 | 125.95 |
| నవంబర్ | 169.80 | 192.75 | 141.74 | 152.74 | 163.72 | 126.82 |
| డిసెంబర్ | 169.98 | 194.48 | 141.32 | 152.20 | 164.05 | 126.89 |
| (2026) జనవరి | 171.34 | 192.89 | 139.98 | 152.38 | 167.2 | 127.11 |
| ఫిబ్రవరి | 177.84 | 193.45 | 139.20 | 153.94 | 172.5 | 129.37 |
| మార్చి | 210-225 | 193.61 | 138.15 | 153.48 | 180-190 | 131-140 |

(నోట్: నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్(ఎన్ఐసీ) గణాంకాల ప్రకారం నూనెల ధరలు)



# మార్కాపురం జిల్లాకు కొత్త ఊపిరి

## - కలెక్టర్ విజయ సునీతకు బీజేపీ నాయకుల అభినందనలు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లాలో తొలిసారిగా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన, విజయ సునీతకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ కమిటీ కార్యకర్తలు ఘనంగా అభినందనలు తెలియజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం కలెక్టర్‌ను,మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి, విజయవంతమైన పాలన చేయాలని తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో పరిపాలనను ప్రజల కందుబాటులో ఉంటు, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా అమలు చేస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఇటీవలి కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ధరల పెరుగుదల, ఉపాధి సమస్యలు, తాగునీటి కొరత, రోడ్ల దుస్థితి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, తక్షణ చర్యలు తీసుకుంటే పరిపాలనపై విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు. జిల్లాలో పారిశుద్ధ్యం, విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను మెరుగుపరచాలని సూచించారు. ముఖ్యంగా పేదలకు అందుబాటులో ఉండే వైద్య సేవలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని కోరారు.కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన విజయ సునీత సమర్థతతో పని చేసి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు సరోజిని, బొంతల కృష్ణ, జీవి రెడ్డి, అల్లి ఆకుల సుబ్బారావు, కడియం రామయ్య, పొట్టి సుబ్బారావు, గోళ్ళ సతీష్ కుమార్, నాగరాజ్, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బేస్తవారపేట, కంభం స్టేషన్లపై ఆకస్మిక తనిఖీలు

## పెండింగ్ కేసులపై వేగం పెంచాలని ఎస్పీ ఆదేశం

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్, మార్చి 31,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా పరిధిలోని బేస్తవారపేట, కంభం పోలీస్ స్టేషన్లపై జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టేషన్లలోని వ్యవస్థ, సిబ్బంది పని తీరు, కేసుల పురోగతి వంటి అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.మంగళవారం నిర్వహించిన ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలు, రికార్డులు, ఫైల్స్, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, ఫిర్యాదుల స్వీకరణ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. కంభం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, పరిశుభ్రతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల నిర్వహణ, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను ప్రశ్నించి పలు మార్గదర్శకాలు ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, విచారణను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నమోదైన ప్రతి కేసు సమయానికి పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నేరాల నియంత్రణలో భాగంగా గస్తీని మరింత ముమ్మరం చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు రాత్రి పహారా బలపరచాలని, డయల్ 112 ద్వారా వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకోవాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, అత్యవసర ద్వారాలు, ఫైర్ సేఫ్టీ వంటి అంశాలను నిరంతరం తనిఖీ చేయాలని పేర్కొన్నారు.స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి, వారి సమస్యలను సమగ్రంగా వినిపించుకొని, వెంటనే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు.జిల్లాలో బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలీసింగ్, అమలు చర్యలను సమర్థంగా చేపట్టడం వల్ల నేరాలు తగ్గుముఖం పట్టినట్లు వెల్లడించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కట్టుదిట్టంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఐపీఎల్ సీజన్ ప్రారంభంతో క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. దర్శి పరిధిలో బెట్టింగ్‌కు పాల్పడిన ఆరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపినట్లు, మరికొందరికి నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. యువత, విద్యార్థులు ఇటువంటి అక్రమాలకు దూరంగా ఉండాలని, క్రికెట్‌ను వినోదంగా మాత్రమే చూడాలని సూచించారు.ఈ తనిఖీలలో జిల్లా డిఎస్పి నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, కంభం సీఐ మల్లికార్జున్ రావు, గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య, బేస్తవారపేట ఎస్సై రవీంద్రరెడ్డి, కంభం ఎస్సై శివకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ మహాసభలు, కార్మిక హక్కుల కోసం పోరాటం




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో ఏఐటీయూసీ ఏరియా మహాసభలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్. నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్మిక సమస్యలు, ప్రభుత్వ విధానాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆ లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. కార్మికులకు 8 గంటల పని విధానం ఖచ్చితంగా అమలు చేయాలని, అదనపు పనికి తగిన వేతనం ఇవ్వాలని కోరారు.భూమిలేని పేదల సమస్యలను కూడా ప్రస్తావించారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలం కేటాయించాలని, ఇళ్ల నిర్మాణానికి ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఏఐటీయూసీ అనుబంధంగా ఉన్న 24 సంఘాలను మరింత బలోపేతం చేసి, కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే శక్తి అని, అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభల్లో పెద్ద సంఖ్యలో కార్మికులు, సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలను వెల్లడించారు. కార్యక్రమం చివర్లో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సంకల్పం వ్యక్తం చేశారు.

# రాయవరం బస్సు ప్రమాదంలో ప్రాణాల రక్షణ

## - కృషి చేసిన అధికారులకు ఘన సన్మానం.

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలంలోని రాయవరం వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాద దుర్ఘటనలో సమయస్ఫూర్తితో స్పందించి పలువురు బాధితులను కాపాడిన పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బందిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. రాయవరం చెరువు కట్ట సమీపంలోని భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవా భావంతో పనిచేసిన అధికారులకు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సుబ్బారావు, గ్రామీణ ఎస్సై వేమన, ఏఎస్సై లక్ష్మీరంగయ్య, ఫైర్ హౌస్ ఆఫీసర్ రామకృష్ణ, ఫైర్ సిబ్బంది చిరంజీవి తదితరులను పూలమాలలు వేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ప్రమాద సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా గాయపడిన వారిని రక్షించడంలో వీరు చూపిన ధైర్యం, సేవా స్ఫూర్తిని గ్రామ ప్రజలు ప్రశంసించారు.అలాగే ఈ ప్రమాదంలో శ్రమించి క్షతగాత్రులను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన మాజీ సైనికుడు సానంగుల వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా సన్మానించారు. గ్రామ ప్రజల మధ్య అతని సేవా త్యాగాన్ని కొనియాడుతూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోలమారి రామచంద్రారెడ్డి, కంది రామకృష్ణారెడ్డి, కంచర్ల రవికుమార్ గౌడ్, తమ్మిశెట్టి పండరి, దేవుండ్ల బాలయ్య, ఉప్పు గాలయ్య, తమ్మిశెట్టి ఆంజనేయులు, దేవుండ్ల మల్లయ్య, పొందుగుల నాగిరెడ్డి, కందుకూరు బోరయ్య, కందుకూరి సోమయ్య, సింగారెడ్డి వెంకటరెడ్డి, నాలి పెద్దన్న, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ ఇమాంసా, సయ్యద్ మౌలాలి, దేవుండ్ల కొండయ్య, తమ్మిశెట్టి చంద్రగోపి, కుంచాల వెంకటయ్య, తమ్మిశెట్టి చిన్నఓర్చు నాగరాజు, గాయం సుబ్బరామిరెడ్డి, గాయం వెంకటకృష్ణరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, ఉప్పుతోళ్ల బాలు, మాజీ సర్పంచ్ అడివి అయ్యా, ఇమ్మడి కాశీ విశ్వనాథ్, ముల్లపాటి మురళి, అద్దంకి శ్రీరామ్, కుంచాల వెంకటేశ్వర్లు, సానంగుల వెంకట రవికుమార్, మల్లెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, సేవా ధర్మాన్ని నిలబెట్టిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రంగనాయక స్వామి ఆలయానికి ఎస్పీ హర్షవర్ధన్ రాజు పర్యటన

## - బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు.

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా,పరిధిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన రాచర్ల మండలం జేపీ చెరువు సమీపంలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయాన్ని మంగళవారం జిల్లా పోలీస్ అధికారి హర్షవర్ధన్ రాజు సందర్శించారు. ఏప్రిల్ 2 నుండి 5 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఆలయ ప్రధాన ద్వారాలు, ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, రథోత్సవం జరిగే ప్రదేశం, తెప్పోత్సవం నిర్వహించే ప్రాంతం, కళ్యాణోత్సవ వేదికలను ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలను గుర్తించి, అక్కడ అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్సవాల రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని కోణాల్లో అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై నిరంతర నిఘా ఉంచాలని, ఆలయ పరిసర ప్రాంతాల్లో గస్తీ బలపరచాలని సూచించారు. ముఖ్యంగా రథోత్సవం రోజున భారీ జనసందోహం ఉండే అవకాశం ఉన్నందున అదనపు సిబ్బందిని మోహరించాలని, ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఆలయానికి వచ్చే రహదారులపై వాహనాల రాకపోకలు అంతరాయం లేకుండా కొనసాగేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాలను గుర్తించి క్రమబద్ధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలను నిర్ణయించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, అత్యవసర వైద్య సేవల కోసం ఆరోగ్య శాఖతో సమన్వయం పెంచాలని సూచించారు.ప్రత్యేక స్పందన బృందాలను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం కోసం నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఉత్సవాల రోజుల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమై, ఉత్సవాల నిర్వహణలో పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమాల సమయపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు అవసరమైన ప్రకటనలు చేయాలని కూడా పేర్కొన్నారు.భక్తులు పోలీస్ సిబ్బందికి సహకరించాలని, సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు.ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.పర్యటన అనంతరం పరిధిలోని పోలీస్ స్టేషన్లను కూడా తనిఖీ చేసి, సిబ్బంది పని తీరు, రికార్డుల నిర్వహణపై ఆరా తీసి, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మొత్తంగా నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా, భద్రతాపరంగా లోపాలేమీ లేకుండా నిర్వహించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.



# వ్యాపార వర్గాలకు పెద్ద ఊరట

## - గ్యాస్ అదనపు కోటాతో ఉపశమనం

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, మార్చి 31, (ప్రజా ప్రతిభ):**

రాష్ట్రంలో ఇటీవల గ్యాస్ కొరతపై ఏర్పడిన భయాందోళనలు, వదంతుల మధ్య వ్యాపార వర్గాలకు ఊరటనిచ్చే కీలక నిర్ణయం వెలువడింది. అంతర్జాతీయ పరిణామాల ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ సరఫరాలో వచ్చిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రం గ్యాస్ అదనపు కోటాను భారీగా పెంచింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చే ఈ నిర్ణయం వల్ల హోటళ్లు, వసతిగృహాలు, ఆస్పత్రులు, చిన్న వ్యాపార సంస్థలు మళ్లీ ఊపిరి పీల్చుకునే పరిస్థితి ఏర్పడనుంది.రాష్ట్రంలో గ్యాస్, పెట్రోలు, డీజిల్ సరఫరా పరిస్థితులపై ఆయిల్ కంపెనీలు, గ్యాస్ ఏజెన్సీలు, కోఆర్డినేటర్లతో నిర్వహించిన సమీక్ష అనంతరం ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి వివరాలు వెల్లడించారు. వాణిజ్య అవసరాలకు గ్యాస్ కోటాను గతంలో పరిమితంగా పెంచిన కేంద్రం, తాజా నిర్ణయంతో దాన్ని 70 శాతం వరకు విస్తరించడం విశేషమన్నారు. ఈ నిర్ణయం వల్ల ముఖ్యంగా హోటల్ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయని తెలిపారు.వ్యాపారులు తమ అవసరాలను సంఘాల ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్లకు తెలియజేస్తే, ప్రాధాన్యత ఆధారంగా గ్యాస్ కేటాయింపులు జరుగుతాయని స్పష్టం చేశారు.స్థానిక స్థాయిలో అవసరాల అంచనా వేసి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఇటీవల సోషల్ మీడియాలో వ్యాపించిన యుద్ధ వదంతుల ప్రభావంతో గ్యాస్ బుకింగ్‌లు అనూహ్యంగా పెరిగాయని తెలిపారు. సాధారణంగా రోజుకు 1.80 లక్షల బుకింగ్‌లు నమోదవుతుండగా, ఒక్కరోజే 5 లక్షల వరకు బుకింగ్‌లు రావడం వల్ల సరఫరా వ్యవస్థపై భారీ ఒత్తిడి ఏర్పడిందన్నారు. వినియోగదారులు భయంతో ముందస్తుగా బుకింగ్‌లు చేయడం వల్ల డెలివరీల్లో ఆలస్యం చోటుచేసుకున్నదని వివరించారు.ఈ పరిస్థితిని అధిగమించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయని తెలిపారు. పట్టణాల్లో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు మాత్రమే గ్యాస్ బుకింగ్‌కు అనుమతించే విధానం అమల్లోకి రావడంతో అనవసర బుకింగ్‌లు తగ్గుముఖం పట్టాయని చెప్పారు.దీంతో బ్యాక్‌లాగ్ బుకింగ్‌లను వేగంగా క్లియర్ చేసే అవకాశం ఏర్పడిందని వివరించారు.ప్రస్తుతం రాష్ట్రంలో గ్యాస్ సరఫరా క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోందని తెలిపారు. కొద్ది రోజులుగా ఉన్న అంతరాయాలు తగ్గిపోతున్నాయని, రాబోయే రోజుల్లో పూర్తి స్థాయిలో సరఫరా పునరుద్ధరణ జరుగుతుందని చెప్పారు.వాణిజ్య రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం సమగ్రంగా అర్థం చేసుకుందని, గ్యాస్ కొరత కారణంగా మూతపడే పరిస్థితికి చేరుకున్న హోటళ్లు, ఇతర వ్యాపారాలపై ప్రభావం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదనపు కోటా అమలు వల్ల వ్యాపార కార్యకలాపాలు తిరిగి పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ సరఫరాపై క్షేత్రస్థాయి సమాచారం సేకరించగా 16 గ్యాస్ ఏజెన్సీల వద్ద అధిక కనెక్షన్లు ఉండటం వల్ల సమస్యలు తలెత్తినట్లు గుర్తించామని తెలిపారు. ఒక్కో ఏజెన్సీ పరిధిలో 40 వేలకుపైగా కనెక్షన్లు ఉండటం వల్ల బుకింగ్‌ల ఒత్తిడి పెరిగిందని, దీనిని పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపడుతున్నామని వివరించారు.బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహించి ఇప్పటివరకు 146 కేసులు నమోదు చేసి, 4,285 గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. అవసరాలను ఆసరాగా చేసుకుని అక్రమంగా గ్యాస్ విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పెట్రోలు, డీజిల్ సరఫరాపై కూడా ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 17 రోజులకు సరిపడా నిల్వలు



ఉన్నాయని తెలిపారు.మొత్తం 4,510 పెట్రోల్ బంకుల్లో కేవలం నాలుగు మాత్రమే తాత్కాలికంగా పనిచేయడం లేదని, అవి కూడా ఆర్థిక కారణాల వల్లేనని పేర్కొన్నారు. ఇటీవల వదంతుల ప్రభావంతో వాహనదారులు ఒక్కసారిగా బంకులకు రావడంతో కొంత ఒత్తిడి ఏర్పడిందని, ప్రస్తుతం పెట్రోలు 8 శాతం, డీజిల్ 2.4 శాతం అదనంగా సరఫరా చేస్తున్నామని వివరించారు.గ్యాస్ సరఫరా మెరుగుదలకు సముద్ర మార్గం ద్వారా ఎల్పీజీ దిగుమతులను పెంచుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నం ద్వారా ఇటీవల వచ్చిన సరఫరాతో పరిస్థితి మెరుగైందని, త్వరలో మరిన్ని సరఫరాలు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. దీంతో పూర్తిస్థాయిలో ఇబ్బందులు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా పీఎన్జీ గ్యాస్ కనెక్షన్లను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఐదు సంస్థలకు విస్తరణకు అనుమతులు ఇచ్చి, గ్యాస్ వినియోగాన్ని విస్తృతం చేసే ప్... ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇది భవిష్యత్తులో గ్యాస్ సరఫరాపై ఒత్తిడి తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ప్రజలు వదంతులను నమ్మవద్దని, అవసరం లేకుండా గ్యాస్ బుకింగ్‌లు చేయవద్దని సూచించారు. ఎలాంటి సమస్యలైనా హెల్ప్‌లైన్ 1967 కు తెలియజేస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు. సరఫరా, నిల్వలు, బుకింగ్‌లపై రోజువారీ సమాచారం అందిస్తూ ప్రజల్లో విశ్వాసం పెంచేలా ప్రభుత్వం చర్యలు కొనసాగిస్తోందని వెల్లడించారు.మొత్తంగా కేంద్రం తీసుకున్న నిర్ణయం, రాష్ట్రం చేపడుతున్న చర్యలు కలిసి గ్యాస్ సరఫరా వ్యవస్థను మళ్లీ గాడిలోకి తీసుకువస్తున్నాయని, వ్యాపార వర్గాలకు ఇది పెద్ద ఊరటనిస్తోందని స్పష్టమవుతోంది.

## భగవాన్ మహావీర్‌కు నివాళులు అర్పించిన వైఎస్ జగన్



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ):**

మహావీర్ జయంతి సందర్భంగా, తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో, కార్యక్రమం నిర్వహించారు. జైన మత స్థాపకుడు భగవాన్ మహావీర్ జయంతిని,పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహావీర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహావీర్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే పంచ మహా వ్రతాల ద్వారా మానవాళికి నైతిక విలువలను అందించిన మహనీయుడు మహావీర్ అని వివరించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన బోధనలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహావీర్ చూపిన మార్గం నేటికీ ప్రాసంగికమని, ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవ సంబంధాలు విలువలపై ఆధారపడి ఉండాలనే సందేశాన్ని మహావీర్ ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు.కార్యక్రమంలో పార్టీ నేతలు రోజా, లేళ్ల అప్పిరెడ్డి, సతీష్ కుమార్ రెడ్డి, అలాగే జైన్ సమాజానికి చెందిన నాయకులు మనోజ్ కొఠారి, కుందన్ గాంధీ, ప్రవీణ్ కుమార్ జైన్, మనోజ్ జైన్ తదితరులు పాల్గొన్నారు. మహావీర్ బోధనలను స్మరించుకుంటూ సమాజంలో శాంతి, సహన భావాలు పెంపొందించాలని ఆకాంక్షించారు.మహావీర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహావీర్ చూపిన అహింసా మార్గం సమాజానికి శాశ్వత మార్గదర్శకమని, ప్రతి ఒక్కరి జీవితంలో ఆ విలువలు ప్రతిఫలించాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ పోటీలు



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, మార్చి 31( ప్రజా ప్రతిభ)**

స్థానిక మండల కేంద్రంలో మండల స్థాయి జి ఎఫ్ ఎల్ ఎన్ (గ్రాడ్యుయేటెడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు డాంగే షరీఫ్ మరియు బరిగే నరసింహారావు మాట్లాడుతూ, విద్యార్థులు చిన్నతనం నుంచే చదవడం, రాయడం మరియు ప్రాథమిక గణితంపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేవలం విద్యార్థులనే కాకుండా, వారి విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రథమ స్థాన విజేతల తల్లిదండ్రులను మరియు సంబంధిత తరగతి ఉపాధ్యాయులను అధికారులు ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన అధికారులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## దద్దణాల కృష్ణారెడ్డిని పరామర్శించిన అన్నా రాంబాబు

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలం మద్దలమడక గ్రామానికి చెందిన, దద్దణాల కృష్ణారెడ్డి గుండె సంబంధిత వ్యాధితో, ఇటీవల అస్వస్థతకు గురై శస్త్రచికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పరామర్శించారు. మంగళవారం గ్రామానికి చేరుకున్న అన్నా రాంబాబు నేరుగా కృష్ణారెడ్డి ఇంటికి



వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా జాగ్రత్తలు పాటించాలని సూచిస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కృష్ణారెడ్డి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శ కార్యక్రమం గ్రామంలో సానుభూతి వాతావరణాన్ని కలిగించింది. నాయకులు, కలిసి బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది.

## రైతు పొలంలో విద్యుత్ మోటార్ అపహరణ

**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు మార్చి 31 ( ప్రజా ప్రతిభ)**

మండల పరిధిలోని నాగంపల్లి గ్రామంలో చోరీ కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు కొండ్రు చిన్నయ్య తన పొలంలో సాగు నీటి కోసం ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్‌ను గుర్తు తెలియని దుండగులు అపహరించారు.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. రోజువారీ వ్యవసాయ పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆయన తన పొలానికి వెళ్లారు. అక్కడ ఉండాల్సిన విద్యుత్ మోటార్ కనిపించకపోవడంతో షాక్‌కు గురయ్యారు. దొంగలు మోటార్‌కు ఉన్న వైర్లను, పైపులను కత్తిరించి మోటార్‌ను ఎత్తుకెళ్లినట్లు గమనించారు. సుమారు 25 వేల రూపాయల విలువైన మోటార్ పోవడంతో చిన్నయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాగు సమయంలో మోటార్ చోరీకి గురవ్వడంతో పంటకు నీరందించడం కష్టమవుతుందని రైతు వాపోతున్నారు. గ్రామంలో పోలీసులు గస్తీ పెంచి, దొంగలను పట్టుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆందోళన

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , మార్చి 31,(ప్రజా ప్రతిభ):**



మార్కాపురం జిల్లాలో ఉపాధ్యాయుల సమస్యలు రోజురోజుకూ, తీవ్రమవుతున్నాయని బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా పేరుకుపోతున్న, సమస్యలపై ప్రభుత్వం తక్షణ స్పందన చూపాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఉపాధ్యాయుల జీవనోపాధి, సేవా భద్రత, పదోన్నతులు, బకాయిల చెల్లింపులు వంటి కీలక అంశాల్లో నిర్లక్ష్యం కొనసాగుతుండటంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని తెలిపారు.ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో జీతాలు, భత్యాలు, పెన్షన్ విధానం ప్రధానంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. 12వ పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి, కనీసం 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని సంఘం డిమాండ్ చేసింది.మధ్యంతర భృతి వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని కోరారు. నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ నగదు చెల్లింపులు చేయకపోవడం ఉపాధ్యాయులకు ఆర్థిక భారంగా మారిందని చెప్పారు.సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా 2003 తరువాత నియమితులైన ఉపాధ్యాయులకు న్యాయం జరగాలంటే పాత పెన్షన్ విధానం తప్పనిసరి అని తెలిపారు. డీఎస్సీ ద్వారా నియమితులైన వారికి సంబంధించిన మెమో ప్రకారం పెన్షన్ అమలు చేయాలని కూడా కోరారు.ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వేల కోట్లలో పేరుకుపోయాయని, వాటి చెల్లింపుకు స్పష్టమైన రోడ్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఉపాధ్యాయుల ఆర్థిక స్థితి దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత విద్యాభ్యాసానికి సంబంధించిన అనుమతులను జిల్లా స్థాయిలోనే త్వరితగతిన ఇవ్వాలని సూచించారు.తక్కువ విద్యార్థుల సంఖ్య పేరుతో పాఠశాలలను మూసివేయడం విద్యా వ్యవస్థకు హానికరమని, ఈ విధానాన్ని వెంటనే నిలిపివేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు మూసివేస్తే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. కొత్తగా ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడం వల్ల బోధనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు.మెగా డీఎస్సీ 2025లో జరిగిన అవకతవకలను వెంటనే విచారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెరిట్, రోస్టర్ ప్రకారం సీనియారిటీ జాబితాలు సిద్ధం చేసి పదోన్నతులు ఇవ్వాలని, దీర్ఘకాలంగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.ఆశ్రమ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో పదోన్నతులు వెంటనే చేపట్టాలని, ఎస్టీ ఉపాధ్యాయులకు సేవలోనే ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాలు కల్పించాలని సూచించారు. కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులకు కనీస టైమ్‌స్కేల్ అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని సంఘం నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్కిపోగు ఆంథోనీ, ప్రధాన కార్యదర్శి జగన్నాథం నాగయ్య, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసులు యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి మెడబలిమి ముసలయ్య, రాష్ట్ర కార్యదర్శి ముండ్ల సజీవరాజు, తుదొడ్డి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు పాపబత్తిన నాగేశ్వరరావు, నల్లబోతుల శ్రీనివాసులు, కె ప్రదీప్ కుమార్, ఆదిమూలపు కొండలరావు, రత్నరాజు, గాలం కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

### కల్లా రాజధాని పూర్తయితే తీర్మానం ఎందుకు

## కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వైవీ సుబ్బారెడ్డి

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, మార్చి 31,(ప్రజా ప్రతిభ ):**



రాజధాని అమరావతి అంశం మళ్లీ రాజకీయ వేదికపై చర్చకు దారి తీసింది. గుంటూరు నగరంలో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో రాజధాని తీర్మానం, అభివృద్ధి పనులపై కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులు, సమన్వయకర్తలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సమావేశంలో పార్టీ పార్లమెంటరీ నేత వైవీ సుబ్బారెడ్డి ప్రసంగం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.రాజధాని అమరావతిని 2028 నాటికి పూర్తి చేస్తామని ప్రభుత్వం ప్రకటిస్తుంటే, అదే సమయంలో అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం తీసుకురావడం వెనుక ఉద్దేశ్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లకుండా తీర్మానాల పేరుతో ప్రజల్లో భ్రమలు సృష్టించడం జరుగుతోందని అన్నారు. ప్రజలకు కనిపించే విధంగా పనులు చేయకుండా కేవలం ప్రకటనలు, తీర్మానాలకే పరిమితం అవుతోందని విమర్శించారు.అమరావతి పేరుతో ఇప్పటికే వేల ఎకరాల భూములను సేకరించినప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. భూములు ఇచ్చిన రైతులు ఇంకా అనిశ్చితిలోనే ఉన్నారని, వారికి ఇవ్వాల్సిన అభివృద్ధి ప్లాట్లు, మౌలిక వసతులు, ఆదాయ భద్రత వంటి అంశాలు నిర్లక్ష్యం పాలయ్యాయని పేర్కొన్నారు. రైతుల త్యాగాలను గౌరవించకుండా రాజధాని పేరుతో రాజకీయ లాభాలు పొందే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.రాజధాని అభివృద్ధి పేరుతో భారీ ఖర్చులను చూపిస్తూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపుతున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉన్నప్పటికీ లక్షల కోట్ల ప్రణాళికలు ప్రకటించడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్తులో రాష్ట్రాన్ని మరింత కష్టాల్లోకి నెట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, తీర్మానాల ద్వారా రాజకీయ ప్రచారం చేసుకోవడం సరైన విధానం కాదని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను పక్కనబెట్టి ప్రచారంపై దృష్టి పెట్టడం వల్ల పాలనలో లోపాలు బయటపడుతున్నాయని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బెదిరింపులు, ఒత్తిడులు తీసుకొచ్చినా తమ కార్యకర్తలు వెనుకడుగు వేయలేదని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా పార్టీ శ్రేణులు ధైర్యంగా నిలబడి ప్రజలతో మమేకమవుతున్నాయని అభినందించారు.మాజీ మంత్రుల ఇళ్లపై జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన ప్రభుత్వం స్వయంగా దాడులకు ప్రోత్సాహం ఇస్తోందని విమర్శించారు. భయపెట్టే రాజకీయాలకు తలవంచే పరిస్థితి తమకు లేదని స్పష్టం చేశారు.ప్రజల వద్దకు వెళ్లి నిజాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని ఆయన సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎలా అమలు కాలేదో, ప్రజలను ఎలా మోసం చేసిందో ఇంటింటికీ వెళ్లి చెప్పాలని పిలుపునిచ్చారు. వచ్చే కాలంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని కోరారు.రైతుల సమస్యలపై ప్రత్యేకంగా స్పందిస్తూ, గత ఏడాది రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోయినా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తమ పాలనలో రైతులకు మద్దతు ధరలు, సహాయక చర్యలు అందించామని గుర్తు చేశారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు.ఓటర్ల జాబితాలపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో సమన్వయకర్తలు, కార్యకర్తలు ఓటరు జాబితాలను జాగ్రత్తగా పరిశీలించాలని, ఎలాంటి అక్రమాలు జరిగితే వెంటనే స్పందించాలని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లడంలో నాయకులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. భవిష్యత్తు రాజకీయాలకు సిద్ధంగా ఉండాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం లభించిందని నాయకులు అభిప్రాయపడ్డారు. రాజధాని అంశం, రైతు సమస్యలు, రాజకీయ పరిణామాలపై వచ్చే రోజుల్లో మరింత ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశాలు ఉన్నాయని సంకేతాలు వెలువడ్డాయి.

# కూపర్ కనోలీ సూపర్ షో..

## గుజరాత్‌పై పంజాబ్ థ్రిల్లింగ్ విక్టరీ



ఛండీఘర్: ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్ అదిరిపోయే బోణీ కొట్టింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 3 వికెట్ల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందుకుంది. 163 పరుగుల లక్ష్య ఛేదనలో పంజాబ్ మిడిల్ ఆర్డర్ కుప్పకూలినా, యువ ఆటగాడు కూపర్ కనోలీ (44 బంతుల్లో 72 నాటౌట్; 5 ఫోర్లు, 5 సిక్సర్లు) అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఒంటిచేత్తో జట్టును గెలిపించాడు. కీలక సమయంలో జేవియర్ బార్ట్‌లెట్ (5 బంతుల్లో 11 నాటౌట్) మెరుపులు మెరిపించడంతో మరో 5 బంతులు మిగిలి ఉండగానే పంజాబ్ విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసింది. శుభ్‌మన్ గిల్ (39), జోస్ బట్లర్ (38) రాణించడంతో గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో విజయ్‌కుమార్ వైశ్యాఖ్ 3 వికెట్లతో సత్తా చాటగా, యజువేంద్ర చాహల్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన పంజాబ్‌కు ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 37; 4 సిక్సర్లు) మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అయితే అతను ఔటయ్యాక పంజాబ్ ఇన్నింగ్స్ ఒక్కసారిగా తడబడింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (18) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. 118 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పంజాబ్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులో పాతుకుపోయిన కూపర్ కనోలీ, గుజరాత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా సంయమనంతో ఆడుతూనే, వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు, సిక్సర్లు బాదుతూ స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. ఆఖరి ఓవర్లలో మ్యాచ్ తీవ్ర ఉత్కంఠను రేపింది. చివర్లో మార్కో యాన్సెన్ (9) ఔటవ్వడంతో పంజాబ్ శిబిరంలో ఆందోళన మొదలైంది. అయితే కనోలీకి జత కలిసిన బార్ట్‌లెట్ ఒక సిక్సర్ బాది సమీకరణాన్ని సులభతరం చేశాడు. దీంతో పంజాబ్ 19.1 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఈ సీజన్‌లో తమ తొలి విజయాన్ని ఘనంగా నమోదు చేసింది. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు తీసినా ఫలితం లేకపోయింది. కనోలీ అసాధారణ పోరాట పటిమతో పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

## ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్..



**న్యూఢిల్లీ:** ఇండిగో ఎయిర్‌లైన్స్ నూతన సీఈవోగా విల్లీ వాల్ష్ నియామకమయ్యారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికారికంగా వెల్లడించింది. ఈ సంస్థ సీఈవోగా ఉన్న పీటర్ ఎల్బర్స్ ఇటీవల తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో కొత్త సీఈవో కోసం చూసిన సంస్థ.. విల్లీ వాల్ష్‌ను నియమించుకుంది. విల్లీ వాల్ష్ గతంలో బ్రిటీష్ ఎయిర్‌వేస్, ఐఏజీ సంస్థలకు సీఈవోగా పని చేశారు. ప్రస్తుతం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఏటీఏ)గా వ్యవహరిస్తున్నారు.

ఆయన నియామకంపై ఇండిగో ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా స్పందించారు. విల్లీ తమ సంస్థలో చేరడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎయిర్‌లైన్స్ విభాగంలో ఎన్నో విజయాలు అందుకున్న విల్లీ వాల్ష్ తమ సంస్థకు నాయకత్వం వహించనుండటం ఆనందంగా ఉందన్నారు. అలాగే, ఇండిగోలో తన చేరికపై విల్లీ వాల్ష్ కూడా ప్రకటన చేశారు. ఇండిగో సంస్థను నడిపించబోతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంస్థకు గొప్ప పునాది, గుర్తింపు ఉందని, సంస్థ కోసం బాధ్యతతో పని చేస్తానని తెలిపారు. ఈ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సంస్థను నడిపించడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రస్తుతం ఐఏటీఏలో పని చేస్తున్న విల్లీ వాల్ష్ ఈ సంస్థలో తన పదవీకాలాన్ని ఈ ఏడాది జూలై 31 వరకు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆగస్టు 3 నుంచి ఆయన ఇండిగో సీఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారు. ఇంతకుముందు సీఈవోగా పని చేసిన పీటర్ ఎల్బర్స్ ఇటీవలే రాజీనామా చేశారు. గత ఏడాది డిసెంబర్‌లో ఇండిగో విమానాలు చాలారోజులపాటు క్యాన్సిల్ అయిన సంగతి తెలిసిందే. దీంతో సంస్థపై చాలా విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆయన తన పదవికి రాజీనామా చేశారు. నిజానికి ఆయన పదవీ కాలం ఇంకా 18 నెలలు ఉంది.

## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త..

### 8వ వేతన సంఘం ఏర్పాటు..

### జీతాలు భారీగా పెరిగే ఛాన్స్!




**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ తన సిఫార్సులను సమర్పించేందుకు 18 నెలల గడువు విధించింది. దీంతో లక్షలాది మంది ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్ల సవరణకు మార్గం సుగమమైంది. కొత్త వేతనాలు 2026 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి పార్లమెంటులో అధికారికంగా ధృవీకరించారు. 2025 నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. జీతాలు, అలవెన్సులు, పెన్షన్ నిర్మాణం వంటి పలు అంశాలపై ఈ కమిషన్ సమీక్షించి, 18 నెలల్లోగా ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తుందని వివరించారు. నివేదిక రావడానికి 2027 మధ్యకాలం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, గత సంప్రదాయం ప్రకారం 2026 జనవరి 1 నుంచే బకాయిలతో సహా కొత్త జీతాలను వర్తింపజేయవచ్చని అధికారులు సూచిస్తున్నారు.

### ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌దే కీలక పాత్ర

ఈ వేతన సవరణలో 'ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్' అత్యంత కీలకం కానుంది. ఉద్యోగులందరి మూల వేతనాన్ని ఒకేసారి పెంచడానికి ఈ గుణకాన్నే ఉపయోగిస్తారు. 7వ వేతన సంఘం 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను సిఫార్సు చేయగా, దానిని ప్రభుత్వం ఆమోదించింది. దీంతో అప్పుడు కనీస మూల వేతనం రూ. 7,000 నుంచి రూ. 18,000కు పెరిగింది. గరిష్ఠ వేతనం రూ. 2.5 లక్షలకు చేరింది.

ఒకవేళ 8వ వేతన సంఘం కూడా ఇదే 2.57 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను కొనసాగిస్తే, ప్రస్తుతం రూ. 18,000గా ఉన్న కనీస మూల వేతనం సుమారు రూ. 46,000కు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ఉద్యోగుల ఆకాంక్షలు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మధ్య సమతుల్యం సాధించాల్సి ఉంటుందని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

ప్రభుత్వం సాధారణంగా ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తుంది. 7వ వేతన సంఘం గడువు 2025 డిసెంబర్ 31తో ముగియడంతో ఈ కొత్త కమిషన్‌ను నియమించారు. మూల వేతనంతో పాటు ఇతర అలవెన్సులు, ప్రస్తుతం 3 శాతంగా ఉన్న వార్షిక ఇంక్రిమెంట్లు, పెన్షన్ విధానంపైనా ఈ కమిషన్ తన సిఫార్సులను అందించనుంది. కమిషన్ నివేదిక, ప్రభుత్వ ఆమోదం తర్వాతే జీతాలు ఎంతమేర పెరుగుతాయనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.

## హర్మ్యూజ్ జలసంధిలో టోల్ వసూలు..

### కీలక ప్రణాళికకు ఇరాన్ ఆమోదం



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై పూర్తి నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేసింది. ఈ జలసంధి గుండా వెళ్లే నౌకలపై టోల్ విధించడంతో పాటు అమెరికా, ఇజ్రాయెల్ నౌకలను నిషేధించడం వంటి అంశాలతో కూడిన 'హర్మ్యూజ్ జలసంధి నిర్వహణ ప్రణాళిక'కు ఇరాన్ పార్లమెంట్ సెక్యూరిటీ కమిటీ ఆమోదం తెలిపింది.

ఈ కొత్త ప్రణాళిక ప్రకారం హర్మ్యూజ్ జలసంధిలో భద్రతా ఏర్పాట్లు, నౌకల భద్రత, పర్యావరణ పరిరక్షణ, ఆర్థికపరమైన అంశాలపై ఇరాన్ దృష్టి సారించనుంది. ముఖ్యంగా ఈ జలసంధి గుండా ప్రయాణించే నౌకల నుంచి ఇరాన్ కరెన్సీ 'రియాల్' రూపంలో టోల్ వసూలు చేయనున్నారు. అమెరికా, ఇజ్రాయెల్‌తో పాటు ఇరాన్‌పై ఏకపక్ష ఆంక్షలు విధిస్తున్న దేశాల నౌకలను కూడా ఈ జలసంధిలోకి అనుమతించబోమని ప్రణాళికలో స్పష్టంగా పేర్కొన్నారు. జలసంధిపై ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, సాయుధ బలగాల పాత్రను బలోపేతం చేయడం, చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ రూపకల్పనలో ఒమన్‌తో సహకరించడం వంటివి కూడా ఈ ప్రణాళికలో భాగమని ఐఆర్ఐబీ నివేదిక తెలిపింది.

### టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్..

## పాకిస్థాన్ క్రికెటర్‌పై నిషేధం..!




**ఇస్లామాబాద్:** స్వదేశంలో జరుగుతున్న టీ20 లీగ్‌లో బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన పాకిస్థాన్ ఆటగాడు ఫఖర్ జమాన్‌పై నిషేధం పడింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ నియమావళిని ఉల్లంఘించిన అతడు రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఈ విషయాన్ని మంగళవారం ఆ దేశ క్రికెట్ బోర్డు వెల్లడించింది. బంతి ఆకృతిని మార్చేందుకు ప్రయత్నించిన ఫఖర్ ఆర్టికల్ 2.14ను అతిక్రమించాడు. దాంతో, అతడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం విధించింది పాక్ బోర్డు.

అసలేం జరిగిందంటే.. పాకిస్థాన్ ప్రీమియర్ లీగ్‌లో లాహోర్ క్వాలండర్స్ జట్టుకు ఫఖర్ జమాన్ ఆడుతున్నాడు. మార్చి 29న కరాచీ కింగ్స్‌తో మ్యాచ్ సమయంలో అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడడ్డాడు. ఈ విషయాన్ని గుర్తించిన అంపైర్లు లాహోర్ జట్టుకు 5 పరుగుల జరిమానా విధించడంతో పాటు కొత్త బంతిని తీసుకున్నారు. ఫఖర్ తీరును తప్పుబట్టిన అంపైర్లు షాహిద్ సైకత్, ఫైజల్ ఖాన్ అఫ్రీది.. టీవీ అంపైర్ అసిఫ్ యాకూబ్, ఫోర్త్ అంపైర్ తారీక్ రషీద్‌లు క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదు చేశారు.

అయితే.. ఫఖర్ మాత్రం తాను ఏ తప్పు చేయలేదని బుకాయించాడు. దాంతో, అతడిపై క్రమశిక్షణ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా అతడు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఆధారాలు చూపించిన అంపైర్లు.. రెండు మ్యాచ్‌ల నిషేధం విధించారు. దాంతో, ఏప్రిల్ 3న ముల్తాన్ సుల్తాన్స్, ఏప్రిల్ 9న ఇస్లామాబాద్ యునైటెడ్ మ్యాచ్‌లకు ఈ స్టార్ బ్యాటర్ దూరం కానున్నాడు.

### బీజేపీలో చేరిన

## టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్



**న్యూఢిల్లీ:** భారతీయ టెన్నిస్ క్రీడాకారుడు, లెజెండరీ ప్లేయర్ లియాండర్ పేస్ సోమవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు సమక్షంలో లియాండర్ పార్టీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పేస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కోల్‌కతాలో పేస్ కలిశారు. దీంతో టెన్నిస్ స్టార్ బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపించాయి. 2021లో లియాండర్ పేస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2022 గోవా ఎన్నికల్లో అతను ఆ పార్టీ తరపున ప్రచారం నిర్వహించాడు. కానీ పేస్ ఆ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీపడలేదు. బీజేపీలో చేరిన తర్వాత పేస్ మాట్లాడారు. తన జీవితంలోని 40 ఏళ్ల పాటు దేశానికి ఆడానని, అనేక టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించానని, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లో ఆడి తనకు, తన కుటుంబానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్త ఫీల్డ్‌లోకి ఎంటర్ అవుతున్నానని, తన సోదరులు తనకు బాధ్యతను అప్పగించారని, ఈ దేశానికి, యువతకు సేవ చేయాలని ఉందన్నారు. ప్రజాసేవ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా, నతిన్ నబిన్‌లకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

## ఈడెన్ గార్డెన్స్‌లో టెస్టులకు బ్రేక్..

### గంగూలీ రియాక్షన్ ఇదే..!



**కోల్‌కతా:** భారత్‌లో టెస్టు మ్యాచ్‌లకు కొన్ని మైదానాలు కేరాఫ్. ప్రతి సిరీస్‌లో కచ్చితంగా ఆయా స్టేడియాల్లో మ్యాచ్‌లు ఉండేలా భారత క్రికెట్ నియంత్రణ మండలి షెడ్యూల్ ప్రకటిస్తుంది. ఈ లెక్కన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో మ్యాచ్ ఉండి తీరుతుంది. అయితే.. ఈసారి 2026-27 షెడ్యూల్‌లో ఈడెన్‌ను కాదని మిగతా వేదికలకు మ్యాచ్‌లు కేటాయించింది బీసీసీఐ. దాంతో, ఈ విషయంపై రగడ మొదలైంది. అయితే.. ఈ అంశంపై బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ మాత్రం సానుకూలంగా స్పందించాడు.

టెస్టు క్రికెట్‌ను మరిన్ని మైదానాలకు విస్తరించాలని బీసీసీఐ భావిస్తోంది. ఈ క్రమంలోనే 2026-27 సీజన్‌లో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనుంది. ఆశ్చర్యంగా వాంఖడే స్టేడియం(ముంబై), ఈడెన్ గార్డెన్స్(కోల్‌కతా)లు మాత్రం వేదికలుగా ఎంపికవ్వలేదు. దాంతో, ఘన చరిత్ర కలిగిన ఈ రెండు మైదానాల్లో మ్యాచ్‌లు ఆడించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అయితే.. టెస్టు మ్యాచ్‌లను మిగతా వేదికల్లో జరపడం శుభపరిణామం అని క్యాబ్ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అన్నాడు.

'ఈడెన్ గార్డెన్స్‌లో పెద్ద టెస్ట్ మ్యాచ్‌లు జరగడం గొప్పగా అనిపిస్తుంది. మాజీ ఆటగాడిగా, బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఈ మైదానంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి ప్రయత్నిస్తా. అయితే.. దక్షిణాఫ్రికాతో టెస్టు మ్యాచ్, ఆపై టీ20 ప్రపంచకప్, ఇప్పుడు ఐపీఎల్ మ్యాచ్‌లు ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్నాయి. ఈడెన్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడించాలని నేను అనుకుంటాను. కానీ, అదే సమయంలో ఇతర మైదానాల్లో కూడా మ్యాచ్‌లు జరగాలిగా' అని గంగూలీ పేర్కొన్నాడు. వచ్చే ఏడాది ఆరంభంలో బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీలో భారత్, ఆస్ట్రేలియా ఐదు టెస్టులు ఆడనున్నాయి. జనవరి 21 నుంచి మొదలయ్యే ఈ సిరీస్ మ్యాచ్‌లను నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్‌లో నిర్వహించనున్నారు.




# కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

### ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం

**టాకీస్:** టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## 2న రామాయణ టీజర్ విడుదల



బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణ'. దాదాపు రూ.3000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం దీపావళి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ఈ సినిమా టీజర్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ క్లియరెన్స్ ఇచ్చింది. ఈ చిత్రం నుంచి 'రామ' పేరుతో రాబోతున్న ఈ టీజర్ విడుదలకు ముందు సెన్సార్ బోర్డు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో ఏప్రిల్ 2న టీజర్ విడుదల చేయడానికి మార్గం సుగమమైంది. దీనితో పాటు ఈ టీజర్ నిడివికి సంబంధించిన వివరాలు కూడా వెల్లడయ్యాయి. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, 'రామ' టీజర్ రన్‌టైమ్ 2 నిమిషాల 38 సెకన్లుగా ఉంది. ఈ టీజర్‌కు సెన్సార్ బోర్డు యూనివర్సల్ రేటింగ్ ఇచ్చింది, దీంతో ఈ టీజర్‌ను అన్ని వయసుల వారు థియేటర్‌లలో వీక్షించవచ్చు. ఇప్పటివరకు చిత్రబృందం కేవలం టైటిల్ వీడియోతో పాటు 3 నిమిషాల 3 సెకన్ల నిడివి గల 'రామాయణ: ది ఇంట్రడక్షన్' అనే క్లిప్‌ను మాత్రమే పంచుకుంది. భారీ వీఎఫ్ఎక్స్ హంగులతో కూడిన ఆ వీడియోలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, రావణుడిగా కన్నడ స్టార్ యష్ లుక్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్‌లను చూపించారు.అయితే ఇప్పుడు రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఈ దృశ్యకావ్యం 2026 నవంబర్‌లో దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## యూట్యూబ్‌లో ధురంధర్-2

### ఫిర్యాదుతో తొలగించిన నిర్వాహకులు


**టాకీస్:** బాలీవుడ్ నటుడు రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో, ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ స్పై థ్రిల్లర్ చిత్రం 'ధురంధర్ 2' పైరసీ ఉచ్చులో చిక్కుకుంది. బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో



దూసుకుపోతున్న ఈ చిత్రం.. యూట్యూబ్‌లో లీక్ కావడం కలకలం రేపుతుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా నడుస్తున్న ఈ సినిమా పూర్తి నిడివి గల పైరేటెడ్ వెర్షన్‌ను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యూట్యూబ్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేశారు. దీంతో మొబైల్ ద్వారా రికార్డ్ చేసిన దాదాపు 4 గంటల నిడివి గల ఈ వీడియోను అప్పటికే వేలాది మంది నెటిజన్లు వీక్షించారు. అయితే ఈ పైరసీ అప్‌లోడ్‌ను గమనించిన అభిమానులు వెంటనే సోషల్ మీడియా వేదికగా దర్శకుడు ఆదిత్య ధర్‌ను ట్యాగ్ చేస్తూ అలర్ట్ చేశారు. ఇక అభిమానుల నుంచి వచ్చిన సమాచారంతో చిత్రబృందం తక్షణమే రంగంలోకి దిగి, యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేయగా.. ఆ పైరేటెడ్ లింక్‌ను విజయవంతంగా డిలీట్ చేసింది యూట్యూబ్. మరోవైపు ఈ పైరసీ అడ్డంకులు వలన సినిమా బాక్సాఫీస్ వద్ద మాత్రం జోరు తగ్గలేదు. కేవలం రెండు వారాల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1400 కోట్ల మైలురాయికి చేరువలో ఉంది. ఇప్పటికే నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచి 'బాహుబలి 2' రికార్డులను సైతం అధిగమించింది.

## ఓటీటీలోకి రాధిక తాయ్ కిళవి మూవీ


**టాకీస్:** సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75



కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు. 63 ఏళ్ల వయసులో రాధిక దాదాపు 5 గంటల పాటు ప్రోస్థటిక్ మేకప్ వేసుకుని మరీ పవునుత్తాయి అనే వృద్ధురాలి పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచారు. ఈ సినిమా కథవిషయానికి వస్తే.. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ కథలో పవునుత్తాయి (రాధికా శరత్‌కుమార్) ఒక కఠినమైన వడ్డీ వ్యాపారి. అయితే ఊహించని విధంగా ఆమె పక్షవాతానికి గురై మంచాన పడుతుంది. ఆమె వద్ద 160 తులాల బంగారం ఉందనే వార్త తెలుసుకున్న ఆమె ముగ్గురు కొడుకులు వేర్వేరు ప్రాంతాల నుంచి హుటాహుటిన ఊరికి చేరుకుంటారు.

## విమర్శలను పట్టించుకోవడం మానేశా

### నిర్మాత కొణిదెల నిహారిక



**టాకీస్:** తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' చేస్తుంటే 'కమిటీ కుర్రోళ్లు' లాంటి కథలు చేయచ్చు కదా.. ఇలాంటి వీఎఫ్ఎక్స్‌లు ఎందుకు అన్నారు. చిన్నచిన్న వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అని మరికొందరు అన్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉన్నారు. అందుకే నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను. నిర్మాతగా ప్రతి సినిమా నుంచి నేర్చుకుంటూనే ఉన్నాను. కొణిదెల కుటుంబం నాకు ఎంత ముఖ్యమో నా బ్యానర్ పింక్ ఎలిఫెంట్ ఫ్యామిలీ కూడా అంతే ముఖ్యం అని నిహారిక అన్నారు.




## వరుస సినిమాలో ప్రభాస్ బిజీ

**టాకీస్:** ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ చిత్రపరిశ్రమలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బడ్జెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341